
# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 24, డిసెంబర్ 2025 | 16 పేజీలు




- శ్వాశత అభివృద్ధి పనులను బీజం వేశామన్న మంత్రి
- కేంద్ర ప్రభుత్వం నుండి ఒక్క పైసా రాలేదన్న మంత్రి సీతక్క
- ఆదివాసి గిరిజనుల సంప్రదాయాలకు ప్రతీకగా గద్దెల నిర్మాణం
- 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా పునరుద్దరణ పనులు



## కారు కూతలు కూసినా..

# చిత్తశుద్ధితో పనిచేస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** ఎవరెన్ని కారు కూతలు కూసిన మేడారం అభివృద్ధికి చిత్తశుద్ధితో సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేసి, సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు.మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు

2 లో..

### మేడారంలో మంత్రి పొంగులేటి సుడిగాలి పర్యటన

మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి మేడారంలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి



- కోట్ల రూపాయల నిషేధిత అంబర్ గంజాయి గుట్కా దిగుమతి..
- అధికారుల కళ్ళు గప్పి విక్రయిస్తున్న చీకటి వ్యాపారస్తులు..
- మత్తుకు బానిసై జీవితాలు ఆగం చేసుకుంటున్న యువత
- అక్రమార్జనకు వత్తాసు పలుకుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు

2 లో..

## బేగం బజార్ టూ..

# వరంగల్ బజార్

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజ ధాని నుండి వరంగల్ మహానగరానికి ప్రభుత్వ నిషేధిత డ్రగ్స్ గంజాయి అంబర్ దిగుమతి అవుతుంది. ఎన్ని అడ్డంకులు ఉన్నా ప్రత్యేక పోలీస్ సిబ్బంది నిఘా పెట్టినా కోట్ల రూపాయల చీకటి వ్యాపా రం కొనసాగుతూనే ఉంది. నగరం నడిబొడ్డుతోపాటు ఉమ్మడి వరంగల్ శివారుల్లో గోడౌన్లు ఏర్పాటు చేసి నిల్వలు చేస్తున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దిగుమతి చేసిన సరుకు ను విక్రయాలకు పాల్పడుతు న్నారు. మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఏజెంట్ వ్యవస్థను ఏర్పాటుచేసి వ్యాపారాలు కొన సాగిస్తున్నారు. అన్నం లేకపోయినా పరవాలేదు అంబర్ గుట్కా డ్రగ్స్ లేకుండా ఉండలేని పరిస్థితిలను తెలం గాణ గ్రామ సీమలకు కల్పిస్తున్నారు. గత పది ఏళ్లలో పోలిస్తే నాలుగు వంతులు తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ భారిన పడ్డ బాధిత రోగుల సంఖ్య పెరిగిందని అధికారిక ఘనంకాలు చెబుతున్నాయి.







2 లో..

## రోడ్‌సేఫ్టీ.. నీటి పారుదలపై

# అధికారులతో సమీక్ష

- సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ, నీటి పారుదల, యూరియా యాప్ పైన వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా రహదారుల భద్రతపై నేషనల్ హైవే అథారిటీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. జాతీయ రహదారి 163 డిజైన్ గాని, నిర్మాణంగాని భద్రత ప్రమాణాలను మెరుగు పరచాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జాతీయ రహదారి 163పై అత్యధిక స్థాయిలో ప్రమాదాలు జరుగుతున్నాయని, సూర్యాపేట-జనగామ రోడ్డులోని ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ చేసే క్రమంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ఫ్లై ఓవర్‌కు రెండు వైపులా రోడ్డు వెడల్పు చేసి యూటర్న్‌లు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే జనగామ నుం డి కరుణాపురం వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల

## బేగంబజార్ టు వరంగల్ బజార్

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలీసు అధికారులు చిన్న చిన్న వ్యాపారస్తులను పట్టుకొని కేసులు నమోదు చేస్తూ చేతులు దులుకుంటున్నారు. గ్రేటర్ వరంగల్ మహానగరంలోని బడా వ్యాపారులను పట్టుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల నిషేధిత మత్తు పదార్థాలు పోలీస్ శాఖ కళ్ళు కప్పి ఎలా నగరానికి చేరుకుంటాయని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల అండదండలు ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే ఇలాంటి వ్యాపారాలు కొనసాగే అవకాశం ఉంటుందని కరాకండిగా చెబుతున్నారు. రాష్ట్రానికి సంబంధం లేని ఇతర రాష్ట్రాల వ్యాపారస్తుల చేతుల్లోనే అంబర్ గుట్కా డ్రగ్స్ వ్యాపారాలు కొనసాగుతున్నాయని సూచిస్తున్నారు. ఇప్పటివరకు చిరు వ్యాపారస్తులపై మాత్రమే కేసులు నమోదు అయ్యాయని హోల్ సేల్ గా చేస్తున్న పెద్ద స్థాయి వ్యాపారాలు కొనసాగుతున్న వ్యక్తులపై ఎక్కడ కేసులు నమోదు చేశారో చెప్పమంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు మహమ్మారిపై ఉక్కు పాదం మోపుతుంటే స్థానికంగా ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్తు పదార్థాలు ఇలాగే కొనసాగితే రాష్ట్ర స్థాయి నుంచి పల్లె సీమ వరకు యువత ప్రజలు సర్వం కోల్పోయే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలు చీకటి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోకపోతే తెలంగాణ సమాజానికి మత్తు పదార్థాలతో ముంపు పొంచి ఉండే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి డ్రగ్స్ అంబర్ లాంటి పదార్థాలు విక్రయించకుండా ప్రజలు సైతం కృషి చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని అంటున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పిల్లలను కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని అప్పుడే డ్రగ్స్ మత్తు రహిత గ్రామాలుగా జిల్లాలుగా రాష్ట్రంగా కొనసాగచ్చని మేధావులు సామాజికవేత్తలు కోరుతున్నారు.




## పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నాం

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి స్వెట్టర్ లు పంపిణీ చేసిన మేయర్

**వరంగల్ సిటీ డిసెంబర్ 23 ప్రభాతవార్త**

పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్ల అందజేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, చలి కాలంలో రక్షణ కోసం ప్రతి సంవత్సరం స్వెట్టర్ లను అందజేస్తున్నామని అన్నారు. అంతే కాకుండా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ ఆసుపత్రుల సమన్వయం తో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి సాధారణ పరీక్షల తో పాటు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. వర్షాకాలంలో రెయిన్ కోట్ లతో పాటు వేసవి కాలం లో క్యాప్ లను చలి కాలం లో స్వెట్టర్లను అందజేస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది వ్యక్తిగత రక్షణకు పి పి ఈ కిట్ లనున్ కూడా అందజేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను మేయర్, కమిషనర్ లు సంయుక్తం గా కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను పాల్గొన్నారు

## కారు"కూతలు కూసినా చిత్తశుద్ధితో పనిచేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

పనులను పర్యవేక్షించారు. సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ పనులను,ఆలయ ఫ్లోరింగ్ పనులను, ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను,మేడారంలో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అడుగడుగున నిషితంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.

**పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఆదేశాలు**

మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో, గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై కూలంకశంగా సమీక్షి ంచి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు.ప్రధాన ద్వారం పనులు కూడా జనవరి 5వ తేదీ లోపు పూర్తిచేయాలని అధికారులు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణం గద్దెల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా త్వరితగతిన లైటింగ్ పనులను పూర్తి చేయాలని రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని , గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులను ఆదేశించారు.దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు వచ్చే జాతర కు సంబంధించిన కార్యక్రమాలు ప్రభుత్వం బ్రహ్మాండంగా నిర్వహిస్తుందని గతంలో కంటే కూడా 200 శాతం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.అధికారులు పట్టుదలతో 31వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని, భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపద్యంలో పోలీస్ శాఖ ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంలో పని చేయాలని అన్నారు.గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడే విధంగా గద్దెల ప్రాంతంలో పాలరాతి శిల్పాలచే పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, తక్కువ సమయంలో 100 శాతం పని చేయాలన్న సంకల్పంతో చిన్న చిన్న అవాంతరాలు కలుగుతున్నప్పటి వచ్చే సంవత్సరం జనవరి 5 వ తేదీ లోగా పనులు పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తున్నామని,గద్దెల ప్రాంతాలలో విశాలమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయడంతో రోడ్డు విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా 29 ఎకరాల భూసేకరణ చేపట్టి పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు.

**వన దేవతల ఆశీసులతో పనులు వేగంగా జరుగుతున్నాయి : మంత్రి సీతక్క**

వన దేవతల ఆశీసులతో పనులు సాఫీగా సాగుతున్నాయని మంత్రి అనసూయ సీతక్క అన్నారు.జాతరకు వచ్చే అన్ని రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని, ఐటిడిఏ ఆద్వర్యంలో తాత్కాలిక పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా, శాశ్వత అభివృద్ధి పనులకే ప్రాధాన్యతకి ఇవ్వాలని , సుందరీకరణ కూడలిలో గ్రాస్ ప్లాంటేషన్ పనులు , రహదారికి ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటించాలని అన్నారు.ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ పనులను చేపట్టామని, పాలరాతి శిల్పాలు ఇతర ప్రాంతాల నుండి తీసుకు రావడం కారణంగానే ఆలయ పునరుద్ధరణ పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. పాలరాతి శిల్పాలపై గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా రూపొందిస్తున్నామని, అమ్మవార్ల దయతో సకాలంలో పనులు పూర్తి అవుతాయని అభిప్రాయపడ్డారు. రాబోయే తరాల వారికి అమ్మవార్ల చరిత్రలు తెలిసే విధంగా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నామని, స్వస్తిక్ ఏర్పాటు విషయంలో గిరిజనుల సాంప్రదాయ ప్రకారంగా ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎవరు రాద్ధాంతం చేయవద్దని కోరారు. పకృతి దైవాలుగా భావించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు ల గొట్టు , గోత్రాల ప్రకారం పనులు చేస్తున్నామని, తామంతా ఒక టీం గా పనిచేస్తూ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుండి భక్తులు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరుతూ, జాతర విశిష్టతపై పాత్రికేయులు సైతం ప్రచారం చేయాలని కోరారు

**గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను విజయవంతం చేయాలి : ఎంపీ బలరాం నాయక్**

మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలతో పనులు చేపట్టడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జీ, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మైన్‌ల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన


**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్23:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 136వ సింగరేణి ఆవిర్భావ సందర్బంగా యాజమాన్యం సింగరేణి వేడుకలు నిర్వహించకపోవడంతో నిరసనగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అన్ని గనులపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ అప్పటి సిఎండి ఖ్వాజా ఉన్నప్పటి నుండి సింగరేణి మొత్తం అన్ని ఏరియాలలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న సింగరేణి డే వేడుకలు ప్రారంభమై గత సంవత్సరం వరకు కొనసాగాయని అన్నారు. ఈ వేడుకలలో కార్మికులు, కార్మికుల కుటుంబాలు, కాంట్రాక్ట్ కార్మికులు, పరిసర ప్రాంత ప్రజలు ఆనందోత్సాహాలతో సింగరేణి డే ఉత్సవాలలో పాల్గొనే వారని, ఈ సంవత్సరం సింగరేణి యాజమాన్యం నిధులను తక్కువగా విడుదల చేసి కేవలం జిఎం ఆఫీసులకు మాత్రమే పరిమితం చేసిందని దీనివలన యావత్ సింగరేణి కార్మిక వర్గం అంతా నిరాశతో, అసంతృప్తికి లోనైనారని అన్నారు. కార్మిక వర్గం అంతా ఆహ్లాదంగా జరుపుకునే సింగరేణి డే ఉత్సవాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేసినా స్పందించలేదని అన్నారు. సింగరేణి కి సంబంధించిన నిధులను సీఎస్ఆర్ పండ్ కింద కోట్ల రూపాయలను వెచ్చిస్తున్న కంపెనీ, ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రెండు కోట్ల రూపాయలు చొప్పున చెల్లిస్తూ, హైదరాబాద్ లో సీసీ కెమెరాలకు వెచ్చిస్తూ, చివరకు ఫుట్ బాల్ ల్ మ్యాచ్ లకు 10 కోట్ల రూపాయలను ఖర్చు చేసిన సింగరేణి యాజమాన్యం సింగరేణి వేడుకలకు నిధులు కేటాయించకపోవడం దారుణం అని అన్నారు. దీనికంతటికి అధికారులు, యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి అని అన్నారు. కార్మికులు కష్టించి పనిచేసే వేలకోట్ల రూపాయలు లాభాలను సంపాదించి పెడుతున్నా కోట్ల రూపాయలు లాభాల నుంచి పెట్టుబడి పేరుతో పక్కకు పెడుతూ వేల కోట్ల టర్నోవర్ చూపెడుతున్న కంపెనీ నిధుల లేమి అంటూ సింగరేణి ఉత్సవాలకు నిధులు కేటాయించక పోవడం తో కార్మికులు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారని అన్నారు.

## రోడ్‌సేఫ్టీ.. నీటి పారుదలపై అధికారులతో సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్మాణం, గ్రామాల వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. రఘునాథపల్లి, స్టేషన్‌ఘనపూర్, నిడిగొండ, చాగల్, చిన్నపెండ్యాల వద్ద లైట్స్ వెలగడం లేదని దీని కారణంగా కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జాతీయ రహదారి 163పై క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదల నివారణకు వేంటేనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు



చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘనపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జనవరి 2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి. విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



**తరిగొప్పుల, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలుపొందిన సందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని చూసి ప్రజలు పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులను గెలిపించుకోవడం శుభపరిణామమన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు అందరూ పాటుపడాలని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయడం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికి అందేలా సమన్వయ సుపరి పాలన సాగించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పందుగ కనకయ్య, నాయకులు అర్జుల పోషిరెడ్డి, ఇంద్ర రెడ్డి, శివకుమార్, మంద చంద్రయ్య, కల్వ రాజు, సిరిగిరి దాసు,అరుణ్ రెడ్డి, భాషా, పులి బాలయ్య, శెట్టె సది, రమేష్, సంపత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన మిత్రులు

**బచ్చన్నపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



అనారోగ్యంతో మరణించిన యాట కమలాకర్ కుటుంబానికి అంత్యక్రియలకు నిమిత్తం తమ వంతు సాయంగా రూ.21వేలను తోటి మిత్రులు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మిత్రుడి మరణం ఎంతో కలచి వేసిందని, తమ మిత్రుడు కమలాకర్ లేడు అనే చేదు వార్త జీర్ణించుకోలేక పోతున్నామని, తమ తోటి మిత్రుడి కుటుంబానికి అండగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2004 బ్యాచ్‌కి చెందిన మిత్రులు తేలు శ్రీనివాస్, క్రాంతి, అంబాలా నాగరాజు, జుకంటి సుభాష్, ఎదుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



**బచ్చన్నపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు జననం గూర్చి విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు అలరించాయి. అలాగే పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదాన చేశారు. ఫాదర్ సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రివైండ్ ఫాదర్ వై. బాలరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బస్టాండ్‌లో ప్రయాణీకులకు కరువైన కనీస వసతులు



**బచ్చన్నపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట బస్టాండ్‌లో కూర్చునే సీట్లు సరిపోకపోవడంతో బస్టాండ్ ఆవరణలో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూర్చునే సదుపాయం లేక నీడ లేకపోవడంతో ఎండలో నిలబడుతున్నటువంటి పరిస్థితి ఉందని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు సరిపడా బెంచీలు ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులను గమనించాలని కోరారు. హైదరాబాద్ సిద్దిపేట జనగామ లాంటి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూర్చుని బెంచీలు లేక ఇబ్బంది పడుతున్నా ఆర్టీసీ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బచ్చన్నపేట బస్టాండ్ ఆవరణలో వెంటనే బెంచీలు వేసి కూర్చునే సదుపాయంఏర్పాటు చేయాలన్నారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు అశోక్ గంగరబోయిన సమ్మయ్య రాళ్ల బండి కనకాచారి గుండా రవి తదితరులు పాల్గొన్నారు.

## నోట్‌పుస్తకాలు పంపిణీ

**జనగామ కల్చరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
హరిజన కాలనీ నీర్మల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ జనగామలోని ఎస్‌బిఐ మున్సిపల్ బ్యాంక్ బ్రాంచ్ లో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేసి ఇటీవల బదిలీపై హన్మకొండ బ్రాంచ్ కి వెళ్ళిన రేఖల ఉష యాదవరావు దంపతులు తమ కుమార్తె రుహిక జన్మదినం సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులందరికీ సుమారు 5వేల రూపాయల విలువ చేసే నోట్‌పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు, క్రేయాన్‌లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యాదవరావు మాట్లాడుతూ మా కుమార్తె జన్మదినం సందర్భంగా మా కుమార్తె ను ఆశీర్వ దించిన ప్రతీఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం హరిజన కాలనీ నీర్మల పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి విద్యార్థులకు అందరికీ నోటి పుస్తకాలు, జామెంట్రీ బాక్స్, డ్రాయింగ్ బుక్స్, క్రేయాన్స్ అందజేశారు.ఈ సమావేశంలో హెచ్ఎం కిరణ్ కుమార్‌తో పాటు పాఠశాల ఏఐపీసీ చైర్మన్ చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు నల్ల నిర్మల, లక్ష్మీ విద్యార్థుల పాల్గొన్నారు..

## కారు ఢీకొని ఒకరు మృతి

**చిల్పూర్, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



మండలంలోని కరుణాపూర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో ఓ వృద్ధుడిని కారు ఢీకొనగా అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెద్దపెండ్యాల గ్రామానికిచెందిన బొమ్మిరెడ్డి కృష్ణారెడ్డి (60) అనే వృద్ధుడు కరుణాపురం జాతీయ రహదారిపై నుండి హైదరాబాద్ వైపు రోడ్డు దాటుతున్న క్రమంలో హైదరాబాదు నుండి హనుమకొండ వైపు వెళ్తున్న కారు ఢీ కొంది. ఈ సంఘటనలో కృష్ణారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలిక మృతి

**కొత్తగూడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలం లోని రేణ్యా తండా కు చెందిన మలోత్ సంతోష్ కూతురు మోక్షి త(9) మంగళవారం మృతి చెందింది. వారం రోజుల క్రితం గాదె వాగు సమీపంలో ఆటో, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాద సంఘటనలో మోక్షి తకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను తొలుత హనుమకొండ తరలించి ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం హైదారాబాద్‌కు సోమవారం తరలిం చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోక్షి త పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

### ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా హరీష్

**రఘునాథపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు చెందిన మేకలగట్టు గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్‌గా ఎన్నికైన పందుగ హరీష్‌కు జనగామ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాములనాయక్ పందుగ హరీష్‌కి అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఉప సర్పంచ్ బాధ్యతలు నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ ఈ నియామకం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పందుగ హరీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం, పారదర్శక పాలన దిశగా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

### సర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షులుగా మల్లయ్య



**తరిగొప్పుల, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
తరిగొప్పుల మండలంలో నూతనంగా ఎన్నికైన 8గ్రామాల సర్పంచులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బొంత గట్టు నాగారం సర్పంచ్ కుర్రె మల్లయ్యను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడుగా మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కత్తుల కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బైరెని రమ బాల రాజ్, కార్యదర్శిగా భూక్య ధనుష్, కోశాధికారిగా దండెం శ్రీనివాస్, ముఖ్య సలహాదారుగా భూక్య రవి, సభ్యులుగా మంచినీళ్ల రాజు, గుగులోతు లలిత రాజులు ఎన్నికయ్యారు నూతన మండల అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సర్పంచ్‌లు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం: స్వర్ణలత

**బచ్చన్నపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :**



కొన్నే గ్రామానికి చెందిన యాట కమలాకర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నేను ఉన్నాననే ధైర్యం చెప్పి ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి అంత్యక్రియలకు గాను రూ.5వేలు ఆర్థిక సాయంను సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అందజేశారు. సర్పంచిగా గెలిచినా కానీ అనునిత్యం పేద ప్రజల కొరకే నాజీవితం అని, ప్రజలు ఎలాంటి ఇబ్బందుల్లో ఉన్న ఆదుకోవడమే తన బాధ్యతఅని అతి చిన్న వయసులో కమలాకర్ మరణం చాలా బాధగా ఉందన్నారు. వారితో పాటు మల్ల సిద్దిరాములు, యాట రామచంద్రయ్య, ప్రభాకర్, సత్తయ్య, వార్డు సభ్యులు యాట నరేష్, తేలు శ్రీనివాస్, కూరాం కనకయ్య, కురాము వెంకటయ్య, కొంక కనకయ్య, పిట్టల ఇస్తారి, యాట ప్రభాకర్, యాట మహేందర్, తిరుమలేష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన గుడుంబా

**సంగెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఓ తండాలో అక్రమంగా గుడుంబా కాస్తూ సుదూర ప్రాంతాలకు రవాణా చేస్తున్న క్రమంలోపోలీసుల వలలో చిక్కుకు పోయారు. ఎస్సై వంశీకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆయా గ్రామాల్లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో రేఖ్యానాయక్ తండ గ్రామంలో పెట్రోలింగుకు వెళ్తున్న సమయంలో పోలీసు వాహనాన్ని చూసి ఇద్దరు వ్యక్తులు తెల్లని కానతో పారిపోతుండగా పోలీసు సిబ్బంది పారిపోతున్న వ్యక్తుల వెంట వెంబడించి పరిశీలించి చూడగా అందులో పది లీటర్ల గుడుంబా ఉన్నట్టుగా గుర్తించారు. వీరిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచార నిమిత్తం ఎస్ఐ వంశీకృష్ణకు అప్పగించారు. తండాకు చెందిన బానోతు అనిల్ (35) పోచమ్మ తండా గ్రామానికి చెందిన మహిళ బానోతు అనిత (31) వీరిద్దరూ భార్య భర్తలు వీరిద్దరూ నిత్యము కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని, కూలి డబ్బులు సరిపోక గుడుంబాను అక్రమంగా తయారు చేస్తూ వరంగల్ పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ లీటరు గుడుంబా 400 రూపాయల చొప్పున విక్రయిస్తారని వీరి వద్ద సుమారు 10 లీటర్ల అక్రమ గుడుంబా స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ 4000 ఉంటుందని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై తెలిపారు. ఎవరైనా గ్రామంలో కానీ తండాలలో కానీ అక్రమంగా గుడుంబా తయారు చేసిన కూడా విక్రయించిన కూడా ఎవరైనా వారి వద్ద కొనుగోలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ చట్టపరంగా పీడియారిటీ కేసు నమోదు చేస్తామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# ముగ్గురిని హత్య చేసిన కేసులో తొమ్మిది మందికి జీవిత ఖైదు

-సంచలన తీర్పు వెల్లడించిన భూపాలపల్లి కోర్టు

-నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన అధికారులను అభినందించిన ఎస్పీ



**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** రాష్టంలో సంచలనం సృష్టించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామములో భూతగాదాల కక్ష్యలో ముగ్గురిని దారుణంగా నరికి చంపిన తొమ్మిది మంది ముద్దాయిలు అయిన లావుడ్య మహంకాళి నాయక్, లావుడ్య భాస్కర్, లావుడ్య సర్దార్, లావుడ్య బాపు నాయక్, లావుడ్య కౌసల్య, లావుడ్య సారయ్య , లావుడ్య బాపు నాయక్, లావుడ్య సమ్మయ్య, అజ్మీర రాజ్ కుమార్ లకు జీవిత ఖైదు విదిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చారు. కేసు యొక్క పూర్వోపరాల ప్రకారం..కాటారం మండలం గంగారం గ్రామములో లావుడ్య మాంజ్యా నాయక్ అనతనికి సర్వే నెంబర్ 365లో 20 ఎకరముల వ్యవసాయ భూమి ఉంది. ఇట్టి భూమి విషయములో మాంజ్యా నాయక్, అతని తమ్ముని కొడుకులకు గత కొన్ని సంవత్సరాలుగా తగాదాలు నడుస్తున్నాయి. ఇరువర్గాల వారు మంథని కోర్టును ఆశ్రయించగా కోర్టు మాంజ్యా నాయక్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అప్పటి నుండి పగతో రగిలిపోయిన మాంజ్యానాయక్ తమ్ముని కొడుకు లావుడ్యా మహంకాళి నాయక్, మాంజ్యా నాయక్ అతని కుటుంబ సభ్యులను చంపి భూమి కాజేయాలనే దుర్బుద్ధితో పథకం ప్రకారం తేదీ 19.06.2021 రోజున మాంజ్యా నాయక్ అతని కొడుకులు లావుడ్య సమ్మయ్య, లావుడ్య భాస్కర్ భాస్కర్ భార్య సునిత వారి కొడుకు సాయి పల్లున కలిసి వారి వ్యవసాయ భూమిలో పనులు చేసుకొంటుండగా ఉదయం 11 గంటల సమయంలో పథకం ప్రకారం లావుడ్య మహంకాళి నాయక్ అతని ముగ్గురు కొడుకులు లావుడ్య భాస్కర్, లావుడ్య సర్జన్ అలియాస్ సర్దార్, లావుడ్య బాపు నాయక్ ఇంకా కొంతమందితో గొడ్డండ్లు, కర్రలు, కారంపొడితో వచ్చి పొలం పనులు చేస్తున్న మాంజ్యా నాయక్, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి కళ్ళల్లో కారంచల్లి గొడ్డండ్లతో నరకగా, తీవ్రమైన గాయాలతో మాంజ్యానాయక్ అతని కొడుకులు సారయ్యా, భాస్కర్‌లు అక్కడికక్కడే చనిపోయారు. మాంజ్యానాయక్ పెద్ద కొడుకు సమ్మయ్య, భాస్కర్ భార్య సునీతలకు తీవ్ర గాయాలు అయి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయి ప్రాణాలు కాపాడుకున్నారు. ఇట్టి కేసులో ప్రత్యక్ష సాక్షి గాయపడిన మృతుడు లావుడ్య మాంజ్యా నాయక్ పెద్ద కొడుకు లావుడ్య సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కాటారం ఎస్సై సాంబ మూర్తి, హత్యలో పాల్గొన్న 9 మందిపై హత్యకేసు నమోదు చేశారు. తదుపరి ఇట్టి కేసులో అప్పటి కాటారం డిఎస్పీ బోనాల కిషన్ దర్యాప్తు ప్రారంభించి నిందితులు తొమ్మిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తదుపరి పక్కా సాక్ష్యాధారాలలో తొమ్మిది మందిపై కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ సమయంలో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో సిడిఓ కె. రమేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టినారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ పగడ్బందిగా వాదనలు వినిపించారు. నిందితులపై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి పై శిక్షను ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఇట్టి కేసులో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు చేసిన అధికారులను, కేసు విచారణ సమయంలో ప్రత్యేకంగా పర్యవేకించిన ప్రస్తుత కాటారం డిఎస్పీ ఎ. సూర్యనారాయణ, ప్రస్తుత కాటారం సిఐ ఈ.నాగార్జునరావు, ప్రస్తుత కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

# ప్రజాస్వామిక తెలంగాణకై పునరంకితమవుదాం..

-తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



**మహదేవపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** ప్రజాస్వామిక తెలంగాణకై పునరంకితమవుదాం అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మంగళవారం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర నాల్గవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం మహాదేవపూర్‌లోని కొమురం భీం విగ్రహం దగ్గర జరిపారు. అదేవిధంగా ప్రముఖ ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్టును ఖండించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్ల పూర్తి కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ ప్రజాస్వామిక ఉద్యమకారులపై నిర్బంధం, అక్రమ కేసుల బనాయింపు నిత్య, కృత్యమవుతూనే ఉన్నాచన్నారు. మొన్ననే తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసింది చూశామన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40 ఏళ్ల అవిశ్రాంతంగా పోరాటం నడిపారన్నారు. ఈ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వ్యక్తులుగా, శక్తులుగా వివిధ సంస్థలుగా తెలంగాణ సమాజం, సంవాదం నడిపింది, సంభాషించింది, రగిలిపోయిందని తెలిపారు. మొదటి దశ ప్రత్యేక తెలంగాణ పోరాటంలో ఉద్యోగులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారన్నారు. 360 మంది వరకు విద్యార్థులు పోలీసుల తూటాలకు బలయ్యారని, ఆ తర్వాతి కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారన్నారు. 90వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు అంశం ఎజెండా పైకి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు నేలపై ప్రధాన విప్లవ పార్టీగా ఉన్న పీపుల్స్ వార్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్‌ను విడుదల చేసిందని తెలిపారు. ఈ డాక్యుమెంట్‌ను ప్రజలు, ప్రజాస్వామిక వాదులను, మేధావులను, కవులు, కళాకారులను విశేషంగా ప్రభావితం చేసిందన్నారు. వివిధ డిక్లరేషన్‌లు ఐన భువనగిరి డిక్లరేషన్, సూర్యాపేట డిక్లరేషన్, వరంగల్ డిక్లరేషన్‌లు వెలువడి తెలంగాణ సమాజంలో పెద్ద కదలికను తీసుకొచ్చాయన్నారు. ఈ వెలుగులోనే..తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ సాంస్కృతిక వేదిక, తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పడి నిర్మాణాత్మక కృషి చేశాయని తెలిపారు. ఐనా కూడా వివిధ కారణాలవల్ల తెలంగాణ ఉద్యమంలో స్తబ్దత, దోబూచులాట పోలేదని, ఈ స్థితిలో తెలంగాణ ఉద్యమకారులందరూ ఐక్యమై 2010 అక్టోబర్ 9న తెలంగాణ ప్రజాఫ్రంట్ పురుడు పోసుకుందన్నారు. పార్లమెంటులో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో ప్రజాఫ్రంట్ పనిచేసిందని అన్నారు. అమరులు గద్దర్, ఆకుల భూమయ్య, మద్దిలేటిల నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. అంతిమంగా మరొక సుమారు 1400 మంది వరకు విద్యార్థి, యువజనుల ఆత్మ బలిదానాలు, కేసుల అనంతరం 2014 జూన్ 2న ప్రత్యేక భౌగోళిక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ ప్రజాస్వామిక హక్కుల కోసం అనేక ఉద్యమాలను టీపీఎఫ్ నిర్వహిస్తూనే వస్తుందన్నారు. గత కెసిఆర్ దశాబ్ద కాల పాలనలో టీపీఎఫ్ నాయకులు కార్యకర్తలపై నిర్బంధాన్ని ప్రయోయోగించి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. ఐనా కూడా తెలంగాణ ప్రజాఫ్రంట్ తన బలాన్ని కూడగట్టుకుని ప్రజలలో నిత్యం పనిచేస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఈనెల 28, 29న రాష్ట్ర నాల్గవ మహాసభలు జరుపుకుంటుందన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం పునరంకిత మవుతూ యావత్ 4కోట్ల తెలంగాణ సమాజం మరో ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ పోరాటానికి సిద్ధం కావల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పీక కిరణ్ స్పష్టం చేశారు. ఇంతటి చరిత్ర కలిగిన తెలంగాణ ప్రజాఫ్రంట్ సభలకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, నాయకులు గాంద్ర మల్లేష్, దారకొండ సూర్య శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలకు ప్రతీక క్రిస్మస్..

**మహదేవపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** మద్దులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మద్దులపల్లి సర్పంచ్ వేల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమన్నారు.

కాటారం వార్త

## ఆదర్శలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం..

-సాగు కష్టాన్ని సాటి చెప్పిన ఆదర్శ విద్యార్థులు

-అలరించిన 'ఆదర్శ అగ్రి ఎక్స్‌పో'

-50 మంది అన్నదాతలకు ఘన సన్మానం






**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివంగత ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వివిధ గ్రామాల్లోని 50మంది రైతులను సాదరంగా స్వాగతించి అన్నదాతల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ రైతుల పట్ల సమాజంలో గౌరవం నింపేలా వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. రైతులతో విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు సాగు చేసే విధానం, ఎదుర్కొనే సమస్యలు, రైతులకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు పట్ల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆలోచింపజేశాయి. విద్యార్థులే రైతులుగా మారి పంట సాగు మొదలు నుంచి మార్కెట్‌కు పంటను తీసుకెళ్లే వరకు అన్నదాతలు పడే కష్టాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ పంట ఉత్పత్తులు, కూరగాయలు, మార్కెట్లో విక్రయించే పద్ధతులపై విద్యార్థులు ప్రత్యేక వ్యవసాయ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆదర్శ అగ్రి ఎక్స్ పో పేరిట రైతులకు అవసరమయ్యే ఆధునిక పనిముట్లు, వినూత్న పంటల సాగు, అధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో అవలంబించే సాంకేతికతను వివరిస్తూ ప్రదర్శించారు. రైతుల జీవితాన్ని, పండించిన పంటల మహత్యాన్ని వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన కళా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. రైతులు దేశానికి వెన్నెముకని, అన్నం పెట్టే రైతన్నలను గౌరవించి ప్రోత్సహించేందుకే రైతులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, రైతులు రాజయ్య, నర్సింహులు, శేఖర్, పోచిరెడ్డి, టీ.రాజు, శంకర్, కిష్టయ్య, జనార్దన్, పీ.రాజు, చంద్రయ్య, రమేష్, సుధాకర్, దేవేందర్, బాపు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల రూపశిల్పి మంతెన శ్రీనివాస్

**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

తొలిసారిగా 5 మండలాల వ్యాయమ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్‌ను కాటారం ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం పీఈటి మంతెన శ్రీనివాస్ అత్యధిక రాష్ట స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో క్రీడాకారులను తయారు చేసినందుకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం కాంప్లెక్స్ పరిధిలో జరిగిన మీటింగ్‌లో వ్యాయామ ఉపాద్యాయుని, ఉపాధ్యాయులు, డిఆర్‌పిలు శిరంగి రమేష్ , తమ్మనవేని రాజయ్యలు పీఈటి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రిన్సిపల్ సోమలింగం, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, పీడి, పిఈటీలు సరస్వతి, విజయలక్ష్మి, షాష, యుగంధర్, రాజేశ్వరి, కార్తీక్, వెంకటేష్, రాధా, మజిమా, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కారు

## గాంధీ పేరు మార్చడం గాంధీని అవమానపర్చడమే

నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

దేశావ్యాప్తంగా కొట్లాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు గ్రామీణ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం నర్సంపేట కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. కేంద్రం తన వాటాను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించుకోవడం, రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడం అందులో భాగమేనని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను లాక్కున్న మోడీ సర్కారు మళ్లీ భారం మోపడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. పనిముట్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని మునుపటి బిల్లులో పేర్కొనడం దుర్మార్గమని విమర్శించారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలనే డిమాండ్ ను పట్టించుకోకుండా ఉన్న కూలీల సంఖ్యను తగ్గిస్తున్నదని ఎత్తిచూపారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వీబీ జీ రామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యథావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఉపాధి పనిదినాలను 200 రోజులకు పెంచాలనీ, రోజువారీ కూలి రూ.600గా నిర్ణయించాలని సూచించారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాముడి సెంటిమెంట్, మతం మత్తులో ప్రజలను ముంచి దేశ సంపదను మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. అందులో భాగంగానే కార్పొరేట్లకు, భూస్వాములకు ఆటంకంగా ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ పోతున్నదని విమర్శించారు. ఓ పక్కన ఇందిరాగాంధీ, నెహ్రూ, గాంధీ మీద రాజకీయ దాడి చేస్తూనే మరోవైపు దేశంలో వామపక్షలు లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం అన్ని పార్టీలను కలుపుకుని ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ప్రజలకు గ్యారెంటీ, భరోసానిచ్చే చట్టాలను నిర్వర్యం చేస్తూ పేదల హక్కుల మీద మోడీ సర్కారు దాడి చేస్తున్నదని విమర్శించారు. జాయింట్ పార్లమెంటరీ, స్టాండింగ్ కమిటీలో కనీసం చర్చకు పెట్టకుండా ఏకపక్షంగా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్ , ఎస్కె అన్వర్, పెండ్యాల సారయ్య, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, లక్క రాజు, జినుకల సుదర్శన్ యాక లక్ష్మీ ఉదయగిరి సరిత, దాసరి నరేశ్, వేములపల్లి సుధాకర్, ఎల్లయ్య, నర్సింహా రాములు, తదితరులు పాల్గొన్నారు.

-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో...

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేకంగా నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్లో ఎం సిపిఐ (యు)నాయకుల వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఎంతో ఆసరాగా నిలిచిందని ఇప్పుడు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం బిల్లు వల్ల పేదల కూలీల ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు .ఒకవైపు కూలీలకు మరిన్ని పరిధిలో పెంచి వారికి ఆసరాగా నిలవాల్సింది పోయి మాకేం సంబంధం లేదన్నట్లుగా 40 శాతమే కేంద్రం భరిస్తుందని 60 శాతం నిధులు రాష్ట్రాలే భరించాలని చేతులు దులుపుకోవడం సిగ్గుచేటు అన్నారు .ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బిల్లని కార్పొరేషన్ అనుకూలంగా తీసుకొచ్చిన బిల్లు మాత్రమేనని , పేదల శ్రమను దోచి కార్పొరేట్లకు సంపద చేకూర్చడానికే కేంద్రం కంకణం కట్టుకుందన్నారు .గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు ఎంతో కొంత ఉపాధి హామీ పథకం ఆసరాగా నిలిచిందని మళ్లీ ఈ పథకం నిర్వీర్యంతో పట్టణాలకు వలస బాట పట్టే ప్రమాదం పొంచి ఉందన్నారు . మహిళా సంక్షేమమే తమ ధ్యేయమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళల ఉపాధి దెబ్బతీస్తూ వారికి ఉపాధి లేకుండా చేస్తుందన్నారు .ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకొని యథావిధిగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ 125 రోజుల పని దినాలను కల్పిస్తూ వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,



కేశెట్టి సదానందం , మోటం సురేష్ ,ప్రభాకర్ ,రాజు జన్ను నీల , సిహెచ్ పుష్ప అవల ప్రమీల ఈర్ల అనూష ,జన్ను విజయ , కోమల జయ , గడ్డం శ్రీను , ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

-మాదన్నపేట గ్రామంలో....

డివిజన్లోని మాదన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ , ఆందోళన చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన విబిజి రాం బిల్లు ప్రతులను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగాఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 125 రోజులకు పెంచాలని , ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు . ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు నేడు వారి పొట్టగొడుతున్నాయని మండిపడ్డారు .వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బిజి రాం బిల్లును రద్దుచేసి జాతీయ ఉపాధి హామీ పథకానికి చట్టబద్ధత కల్పించాలని వారు కోరారు .లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనుమాల రమేష్ గుర్రం రవి అల్లం నరసయ్య ,ఆకుల రాజేందర్, నాతి చిన్న కట్టయ్య ,దానం రాజయ్య కేశెట్టి పెద్ద సాంబయ్య అనసూయ ,గొరె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్దండ నాయకుల గ్రామాలలో అభ్యర్థుల ఓటమి

## సర్పంచి ఎన్నికలపై చర్చించుకుంటున్న మండల ప్రజలు

నల్లబెల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లైన సర్పంచి ఎన్నికల్లో ఉద్దండ నాయకుల గ్రామాలలో అభ్యర్థుల ఓటమిపై సర్వత్ర మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ముందుగా అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ఓటమి విషయంలో గ్రామాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. నారక్కపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ స్వగ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి. మేడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ అంజలి మోహన్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఎన్నికల బరిలోదిగి ఓటమి పాలయ్యారు. కన్నారావుపేట గ్రామంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి చార్ల శివారెడ్డి ఈ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ఓటమి. అరవయ్య పల్లె గ్రామానికి సంబంధించి శివారు గ్రామమైన బిల్లా నాయక తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమి. రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు జెట్టి రామ్మూర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమితో పాటు అనూహ్యంగా భారతీయ జనతా పార్టీ సర్పంచి అభ్యర్థి గెలవడం నమ్మలేని నిజంగా మారింది. గోవిందాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా డెలిగేట్ మాజీ ఎంపిటిసి పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా మునీందర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమి. ముచ్చింపుల తండాలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆంగోత్ ఫుల్ సింగ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలువగా ఈ గ్రామంలో సైతం అభ్యర్థులు ఓటమిపాలయ్యారు. రుద్రగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు భేతి భరత్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి నల్లబెల్లి మండల కేంద్రానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాజీ సొసైటీ డైరెక్టర్ బత్తిని మహేష్ తన స గ్రామంలోని వార్డ్ మెంబర్ గా పోటీ చేసి సైతం ఓటమిపాలయ్యాడు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమి. మండల కేంద్రంలోని 12 వార్డులు ఉండగా ఒక వార్డ్ ఏకగ్రీవం కాగా కేవలం ఒకే ఒక వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందాడు. మిగతా వార్డుల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఓటమిపాలయ్యారు.. విపక్ష బీఆర్ఎస్ పార్టీ విషయంలో మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ప్రస్తుత ప్యాక్స్ చైర్మన్ రాజకీయ ఉద్దండుడు చెట్టుపల్లి మురళీధర్ రావు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమిపాలు కావడం. రంగాపూర్ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వరరావు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమితోపాటు అనూహ్యంగా బిజెపి బలపరిచిన అభ్యర్థి సర్పంచిగా గెలవడం జరిగింది. ముచ్చింపుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఓటమి. గుండ్లపాడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ ఈ గ్రామంలో పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి తప్పలేదు. మామిండ్ల వీరయ్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల చిన్న మోహన్ రెడ్డి గ్రామంలో సైతం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమిపాలయ్యారు. భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే మండలంలోని 14చోట్ల పార్టీ బలపరిచిన అభ్యర్థులను బరిలో దిగారు కేవలం రంగాపూర్ గ్రామంలో మాత్రమే బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయం సాధించగా 13 చోట్ల ఓటమిపాలయ్యారు. మండల కేంద్రం విషయానికొస్తే మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు పార్టీ ఉద్దండుడు తడక అశోక్ గౌడ్ పార్టీ మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ గ్రామంలో కేవలం నాలుగు వార్డుల్లో పోటీ చేయగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కన్నారావుపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ప్రస్తుత పార్టీ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ బొద్ది రెడ్డి ప్రతాపరెడ్డి గ్రామంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి ఓటమిపాలయ్యారు. ఇలా వారి వారి పార్టీల రాజకీయ ఉద్దండుల గ్రామాల్లో వారి పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఓటమిపాలు కావడం పట్ల సర్వత్ర అనేక విమర్శలు వినబడుతున్నాయి. దీంతో ఆయా పార్టీల నియోజకవర్గస్థాయి అధినాయకులు కింది స్థాయి నాయకులనే పట్టించుకోవడం కాదు పార్టీ జెండా మోసే నిజమైన కార్యకర్తలను గుర్తించాలని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే ఆయా పార్టీల స్థానిక నాయకులపై వారి వారి పార్టీల్లోనే వ్యతిరేకత కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని పలు పార్టీల కార్యకర్తల మండల ప్రజల గుసగుసలు బావుటంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఆయా పార్టీల నియోజకవర్గ జిల్లా స్థాయి నాయకులు ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పార్టీలలో ప్రక్షాళన చేయడంతో పాటు అసలైన కార్యకర్తలను కాపాడుకోవాలని లేని పక్షంలో పార్టీల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని పలు పార్టీల కార్యకర్తలు పేర్కొన్నారు.



---

## పాత ముగ్దుంపురం లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

పాత ముగ్దుంపురం గ్రామంలో మంగళవారం కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను సర్పంచ్ల మాస కర్ణాకర్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులు షేక్ ఖాసిం హైదర్ బీ లకు చెక్కులను పంపిణీ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల కోసం కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ లక్ష ఒక వంద పదహారులను లను మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్, నను మాస వీరస్వామి, సంపత్, కటూరి లక్ష్మణ చారి, జన్ను రమేష్, హసీనా, రాజమాత యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్,నాయకులు పటాన్ వలి, హుస్సేన్, యాకూబ్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి



ఖానాపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ తనిఖీలు చేశారు. డిసిపి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల పట్ల పోలీసులు సన్నిహితంగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రవీందర్ రెడ్డి, సిఐ సాయి రమణ, ఎస్ ఐ రఘుపతి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండి స్టేషన్ తనిఖీ

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పోలీస్ స్టేషన్ ను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలిం చారు. ఫిర్యాదుదారుల కేసులు ఎలా నమోదు చేశారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచాలని, నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్ రెడ్డి, రూరల్ సీఐ సాయి రమణ, స్థానిక ఎస్సై రావుల రణధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులపై తప్పుగా మాట్లాడిన పాత్రికేయుడిని ఇక్కడ నుండి పంపాలి

### మన్య సీమా పరిరక్షణ సమితి దోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మంగపేట మండలంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో మన్య సీమా పరిరక్షణ సమితి దోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం మంగపేట మండలంలో 5వ షెడ్యూల్ భారత రాజ్యాంగంలోని ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలుకై గిరిజనులపై జరుగుతున్న అన్యాయముల గురించి పనులు చేస్తున్న తహసీల్దార్ పై తప్పుగా మాట్లాడుతున్న కొంతమంది విలేకరులు తమ ప్రవర్తన మార్చుకోవాలి లేని యెడల గిరిజన ప్రజల చట్టం 1359 ఫస్లీ 1/70 చట్టం ప్రకారం శిక్ష పడుతుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన చట్టాలను వ్యతిరేకించి విరుద్ధంగా మాట్లాడుతున్న విలేకరులను ఉగ్రవాదులుగా టెర్రరిస్టులుగా నిజం ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులైన పాత్రికేయులు నిషేధించబడ్డారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రభుత్వ చట్టాలు గుర్తించి పరిపాలన కొనసాగిస్తున్న పోలీస్ అధికారులను, తహసీల్దార్లను ఎంపీడీవోలను బెదిరించడం తప్పుగా భావించి కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న మంగపేట పాత్రికేయుడు తన తప్పుడు వ్యవహారం మానుకోవాలని లేకపోతే గిరిజన చట్టాల ప్రకారం ఖాళీ చేయించవలసి వస్తుందని హెచ్చరించారు. గిరిజన ప్రాంతం నుండి వెళ్లిపోవాలి అనుమతి లేకుండా లాడ్జీలు కట్టుకొని గిరిజన ప్రాంతంలో గ్రామ పంచాయతీ పరిమిషన్ లేకుండా లాడ్జీలు కట్టుకొని తప్పుడుగా వ్యవహరిస్తున్న పాత్రికేయుడు ఇక్కడ నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనియెడల వారిని గిరిజన ప్రాంతం నుండి నిషేధించబడ్డ జాబితాలో చేర్చి ఉగ్రవాదిగా టెర్రరిస్టుగా దేశద్రోహులుగా భావించవలసి వస్తుందని తెలిపారు.

## కష్టపడి సంపాదించుకున్న ప్రతి రూపాయి విలువైనది.

### జి.జయప్రకాష్, ఎస్బిఐ లీడ్ డిస్టిక్ మేనేజర్.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవ విభాగం పిలుపుమేరకు "మీ డబ్బు మీ హక్కు "కార్యక్రమం కింద మంగళవారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సు ను ఎస్బిఐ లీడ్ బ్యాంక్ జిల్లా అధికారి జయ ప్రకాష్ ప్రారంభించారు. బ్యాంకు పొదుపులు షేర్లు డేవిడెండ్లు మ్యూచువల్ ఫండ్స్ బీమా తదితరాలను విడిపించుకొనుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగాలీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు ఆ పైన ఎన్నో సంవత్సరాలుగా బ్యాంకులలో డిపాజిట్ చేసిన డబ్బు,మ్యూచువల్ ఫండ్స్ ఎల్ఐసి ఆఫ్ ఇండియా తదితర సంస్థలలో పెట్టుబడి పెట్టి ఇప్పటివరకు వాటిని విడిపించుకుండా క్లైన్ చేయనటువంటి ఖాతాదారులందరికీ ఇదొక మంచి అవకాశంగా భావిస్తూ ఈనెల 31 డిసెంబర్ వరకు ఒక అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వరంగల్ రూరల్ ఏబీఎం సుబ్బారావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ప్రతినిధి బరువ ఉదయ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ ఆంజనేయులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ డిసిసిబి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ బాబు బ్రాంచ్ జీవిత బీమా సంస్థ ములుగు శాఖ ఆర్థిక అక్షరాస్యత సంబంధించిన వి ఐ డి ఎస్ సిబ్బంది, డి ఆర్ డి ఎ మహిళా సంఘం సభ్యులు, వివిధ బ్యాంకు శాఖల ఖాతా దారులు పాల్గొన్నారు.

## నామమాత్రంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

### వేడుకలను బహిష్కరించిన ఏఐటీయూసీ గుర్తింపు సంఘం

**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి ఆవిర్భావ వేడుకలను సింగరేణి యాజమాన్యం నామమాత్రంగా తూ..తూ.. మంత్రంగా నిర్వహించడం కార్మికులను, సింగరేణిని అవమానించినట్లని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ ఆరోపించారు. మంగళవారం ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. సింగరేణి వేడుకల సందర్భంగా ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరించి వేడుకలను బహిష్కరించినట్లు తెలిపారు. సింగరేణి డబ్బులను ఇతర ప్రభుత్వ అవసరాలకు 138 కోట్ల తో స్కూల్ అభివృద్ధి పనులకు, ఒకరోజు ఆడే ఫుట్బాల్ ఆటకు పదికోట్ల రూపాయలను ఖర్చు చేసిన సింగరేణి యాజమాన్యం భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా నిర్వహించే ఆవిర్భావ వేడుకలను నిర్వహించడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. ఉత్సవాల సందర్భంగా సింగరేణి ఐక్యతను చాటి చెప్పే విధంగా కార్మికులంతా ఒకే చోట నిర్వహించుకునే ఏకైక పండగ లాంటి వేడుకలను నామమాత్రంగా నిర్వహించడం సరైందికాదన్నారు. ఒకపక్క బొగ్గు బ్లాకులను వేలంలో వేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి ధోరణి మానుకొని రాబోయే రోజుల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఈ వ్యతిరేక విధానాన్ని పై కార్మికు లంతా కలిసికట్టుగా ఉద్యమించాలని ఈ సందర్భంగా రమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## నాణ్యమైన వైద్య చికిత్సలను అందించాలి

### కేంద్ర పరిశీలకులు డాక్టర్ జయంత్

### పీహెచ్.సి, సబ్ సెంటర్ లను పరిశీలించిన కేంద్ర, రాష్ట్ర పరిశీలకులు

**రేగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, మండల కేంద్రంలోని సబ్ సెంటర్ ను మంగళవారం కేంద్ర, రాష్ట్ర పరిశీలకులు పరిశీలించారు. కుష్టి వ్యాధి అవగాహన వ్యాధిగ్రస్తుల నిర్ధారణ సర్వే సందర్భంగా సబ్ సెంటర్ ను సందర్శించారు. ఈనెల 18వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఎల్సిడిసి కార్యక్రమం సర్వే జరుగుతున్నందున రాష్ట్ర లెప్రసీ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు ఆధ్వర్యంలో సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జయంత్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, రాగి వర్ణం గల మచ్చలను గుర్తించి వారికి చికిత్స అందించాలని సూచించారు. ఐదు మచ్చల లోపు గలవారికి ఆరు నెలల మందులు, ఐదు మచ్చల కంటే ఎక్కువ ఉన్నవారికి 12 నెలల చికిత్స మందులను సరిపడా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ చారి, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, రాష్ట్ర అసెస్మెంట్ యూనిట్ మెంబర్లు వెంకటేశ్వర చారి, సకల రెడ్డి, శ్రీనివాస్, లెప్రసీ ఆర్గనైజేషన్ మెంబర్లు కామేశ్వర్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు, పీఎంఓ మల్లయ్య, డిపిఎంఓ ఈరియా నాయక్, సూపర్వైజర్లు వినోద లక్ష్మిమి, రామారావు, ఏఎన్ఎం యాదలక్ష్మి, ఆశా కార్యకర్తలు రజిత, హసీనా, సుభద్ర, స్వప్న, ఇందిరా దేవి, కోమల, పవిత్ర, జరీనా పాల్గొన్నారు.

## కాటారంలో కీటక జనిత వ్యాధులపై శిక్షణ..

### -వైద్య సిబ్బందికి సూచనలు చేసిన డిఎంఅండ్హెచ్ఓ

**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కీటక జనిత సంక్రమిత వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గాలి ద్వారా వ్యాపించే వ్యాధులు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు గురించి ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం కీటక జనత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా ఈ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని తెలిపారు. గాలి ద్వారా టీబీ, క్షయ, కుష్ఠ వ్యాధి నీటి ద్వారా డయేరియా, కలరా ఇలాంటి వ్యాధుల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్సిడి బీపి, షుగర్ వ్యాధులపై మాత శిశు సంరక్షణ వ్యాక్సినేషన్ గర్భవతులను ఎర్లీగా రిజిస్ట్రేషన్ చేయడం గర్భవతులను డెలివరీ కోసం గవర్నమెంట్ ఆసుపత్రులకు పంపించడం, క్యాన్సర్ వ్యాధి పేషెంట్లను గుర్తించి జిల్లా ఆసుపత్రులకు పంపించాలని అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సుధాకర్, సబ్ యూనిట్ ఆఫీసర్లు రమేష్, హలీం, జిల్లా ఎపిడమిక్ టీం కాపర్తి రాజు, తలకోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ సూపర్వైజర్లు పద్మావతి, సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్లు మనోరమ, సుజాత, పద్మావతి, లక్ష్మి ప్రియ, శ్యామల, సరళ, శ్యామల, రజిత, రజిని, విజయలక్ష్మి ప్రియ, నాగరాణి, సునీత పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

### వెంకటాపురం ప్రభాతవార్త.



వెంకటాపురం మండలం రాచపల్లి పరిసర ప్రాంతాలలో వ్యవసాయ పొలాల వద్ద ఏడిఈ బి. ఉమారావు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం "విద్యుత్ శాఖ పొలంబాట".. కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలియజేసిన అంశాలు. 1. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండుటకు రైతులు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్ స్టార్టర్ల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు పలు సూచనలు సలహాలు ఇచ్చినారు. 2. వ్యవసాయ విద్యుత్ బకాయిలు, ఇంటి బకాయిలు చెల్లించవలసిందిగా కోరినారు. 3. విద్యుత్ సిబ్బంది కూడా విద్యుత్ పనుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఏఈ, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నేడు మేడారంలో దర్శనాలు నిలిపివేత

### ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

మేడారం సమ్మక్క, సారలమ్మ దర్శనాలను బుధవారం నిలిపివేస్తున్నట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు. మంగళవారం గద్దెల ఆవరణలో ఆయన మాట్లాడారు. గోవిందరాజు పగిడిద్ద రాజుల గద్దెల ప్రతిష్టాపన కార్యక్రమాలతో పాటు గద్దెల విస్తరణ పనులు సాగు తున్నట్లు చెప్పారు. దీంతో ఒక్కరోజు అమ్మవార్ల దర్శనాలు నిలిపివేస్తున్నామని, భక్తులు సహకరించాలని ఆయన కోరారు. గురువారం యధావిధంగా సమ్మక్క సారలమ్మ దర్శనాలు ఉంటాయని తెలిపారు.

## నూతన జిమ్ సెంటర్ ను ప్రారంభించిన ఏరియా జియం



**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని మరింత మెరుగుపర్చే దిశగా మరో ముందడుగు వేయబడింది. భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీ సి ఈ ఆర్ క్లబ్ లో నూతన జిమ్ సెంటర్ ను ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిదిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి జిమ్ను ప్రారంభించారు. అనంతరం జియం మాట్లాడుతూ .... ఉద్యోగుల ఆరోగ్యమే సంస్థ అభివృద్ధికి మూలాధారమని పేర్కొన్నారు. శారీరక వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, పని సామర్థ్యం కూడా పెరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగానే ఆధునిక వసతులతో జిమ్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉద్యోగులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. భూపాలపల్లి ఏరియాలో ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నూతన జిమ్ ఏర్పాటుచేసినందుకు జీఎంకు క్రీడాకారులు సాలువ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో సేవ అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏటీఎం ఎస్.జోతి, ఏరియా ఇంజనీర్ ఎర్రన్న, ఏజీఎం రవికుమార్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, మోటపలుకుల రమేశ్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.మధుకర్ రెడ్డి, సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు నజీర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

-జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాపు

-కాటారంలో ఘనంగా ప్రభుత్వ అధికారిక క్రిస్మస్ వేడుకలు



**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి పాస్టర్స్ క్రిస్మస్ సెలబ్రేషన్ సబ్ డివిజన్ ఇంచార్జ్ ప్రభుదాస్ సుందిళ్ళ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ క్రిస్మస్ అని కొనియాడారు. యేసు క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్లు క్రైస్తవ పెద్దలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వివిధ చర్చిల పాస్టర్‌లు, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు.

## నేడు నూతన గ్రామ పాలకుల సన్మాన అభినందన సభ

-హాజరుకానున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాలైన కాటారం, మహ ముత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్‌రావు మండలాలల్లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానంతో పాటు అభినందన సభను కాటారం మండల కేంద్రంలోని ఏవిఎస్ కన్వెన్షన్ హాల్‌లో నేడు ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరౌతున్నట్లు తెలిపారు. కావున కాటారం సబ్ డివిజన్ పరిధిలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారంతా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి..

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఆరెల్లి నరేందర్ (45) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన ఆయన హైదరాబాద్ లోని అమీర్పేట్లో గల వెల్నేస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. ఆయన గతంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణ, వీ6 వెలుగు దినపత్రికల్లో పని చేసి ప్రస్తుతం నినాదం పత్రికలో కొనసాగుతున్నాడు. ఆయన మృతి పట్ల వివిధ జర్నలిస్టు సంఘాలు, రాజకీయపార్టీల నేతలు, కుల, విద్యార్థి సంఘాలు సంతాపం తెలిపాయి. కాగా, అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభుత్వం అన్ని విధాల అతని కుటుంబాన్ని ఆదుకొని భరోసానివ్వాలని పలువురు జర్నలిస్టులు కోరారు.

## బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో"బాల్ వివాహ్ ముక్త్ భారత్ "ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి, పోక్సో చట్టం గురించి, విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి, మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు రాధిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి రామారావు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ములుగు జిల్లా వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరంలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పోశెట్టి రామారావును ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసిందని టి టి యు జిల్లా అధ్యక్షులు మహ్మద్ సర్వర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ.. పోశెట్టి రామారావు టి.టి.యు సంఘానికి చేసిన సేవలు నిబద్ధత సంఘ కార్యాచరణలో చూపిన చురుకుదనం మరియు సమర్పణ భావాన్ని పరిగణలోనికి తీసుకొని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించామన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా పక్షాన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మణిపాల్ రెడ్డి కి, ఆదర్శన్ రెడ్డికి సర్వర్ అహ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టెట్ పరీక్ష వాయిదా వేయాలి : డీటీఎఫ్ డిమాండ్

మహముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3, 2026 నుండి నిర్వహించ తలపెట్టిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)ను తాత్కాలికంగా వాయిదా వేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటీఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మంగళవారం ప్రకటనలో పేర్కొంది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమయ్యారని, కొందరు ఉపాధ్యాయులు మూడు దశల ఎన్నికల విధులను కూడా నిర్వర్తించారని డీటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ ఎన్నికల విధుల కారణంగా టెట్ పరీక్షకు సరైన రీతిలో సన్నద్ధమయ్యే అవకాశం ఉపాధ్యాయులకు దక్కలేదని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ జనవరి 3 నుండి టెట్ నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ విడుదల కావడం ఉపాధ్యాయ వర్గాన్ని ఆందోళనకు గురిచేసిందన్నారు. ఎన్నికల విధులు ముగిసిన వెంటనే పరీక్ష నిర్వహించడం అన్యాయమని, ఉపాధ్యాయులపై అదనపు మానసిక ఒత్తిడి కలిగిస్తుందని డీటీఎఫ్ అభిప్రాయపడింది. కావున ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని టెట్ పరీక్షను కొన్ని రోజుల పాటు వాయిదా వేసి, ఉపాధ్యాయులకు సముచితంగా సిద్ధమయ్యే అవకాశం కల్పించాలని డీటీఎఫ్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పాఠశాల విద్యాశాఖ అధికారులను కోరింది. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.లింగా రెడ్డితో పాటు నాయకులు తెలిపారు.

# ఏటూర్‌నాగారం వార్త

## వందన పాఠశాలలో రైతు దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని వందన పాఠశాల యందు డిసెంబర్ 23 మంగళవారం రోజున రైతు దినోత్సవ వేడుకలు విద్యార్థిని, విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులతో రైతు మనుగడ ఉట్టిపడేలా రైతులవిలువ అర్థమయ్యేలా నృత్యాలు, నాటికలు చేపించినారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు డి సంతోష్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముకని, రైతు పండించిన పంటనే ఆహారంగా తీసుకుంటున్నామని, అలాంటి గొప్ప రైతులను తలుచుకుంటూ రైతు దినోత్సవ వేడుకలు జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు జరుగుతున్న కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం 2025 అమలు తీరును పరిశీలించడానికి సెంట్రల్ మరియు స్టేట్ బృందం విచ్చేసినారు. గోవిందరావుపేట గ్రామంలో ఇంటింటి సందర్శన గావించి వ్యాధిగ్రస్తులకు గుర్తింపు కార్యక్రమం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు టీములుగా ఏర్పడి ఇంటింటి సందర్శన గావించి వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారని దీనికి ప్రజలు సహకరించాలని కోరినారు. గ్రామాలలో కుష్టివ్యాధి గురించి ప్రజలలో కరపత్రాలు మరియు మీటింగ్ ల ద్వారా అవగాహన కలిగించాలని ఆరోగ్య సిబ్బందికి తెలియజేసినారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ప్రణాళికలను రోజువారి రిపోర్టులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం డాక్టర్ జయంత్, లెప్రో ఆర్గనైజేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కమలేశ్వర్ రావు, స్టేట్ బృందం వెంకటేశ్వర చారి, సకల రెడ్డి, శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, సంజీవరావు, సంపత్, సూపర్వైజర్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణి

**మొగుళ్లపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త** మొగుళ్లపల్లి మండల పశువైద్యాధి కారి డా.రాకేష్ ఆధ్వర్యంలో వేములపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆరేళ్ల రమేష్, స్థానిక పశువైద్య ఉప కేంద్రం జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేష్ ప్రారంభించారు. సర్పంచ్ ఆరేళ్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత నట్టల మందులు మరియు టీకాలు ఇతర మందులను గొర్రెల కాపరులు వియోగించుకొని గొర్రెలు మేకలను సంరక్షించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తూరు శంకర్ , యాదవ సంఘం అధ్యక్షుడు పెంట శ్రీనివాస్, రైతులు తిరుపతి, గట్టుస్వామి, రాములు, లక్ష్మను, కొమురయ్య, పశువైద్య సిబ్బంది రాజన్న పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై సంఘటితంగా పోరాడుదాం

**టి.యు.సి.ఐ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి**

**డిసెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలుకు పూనుకున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక వర్గం అంతా సంఘటితంగా పోరాడుదామని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ )తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం హన్మకొండలో వరంగల్ హన్మకొండ జిల్లాల జిల్లా స్థాయి టి.యు.సి.ఐ. నిర్మాణ జనరల్ బాడి సమావేశం అడ్డూరి రాజు, అర్షం అశోక్ ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపల్లి రవి మాట్లాడుతూ రెక్కలు ముక్కలు చేసుకుని చెమటలు చిందిస్తున్న కార్మిక వర్గం తమ శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని దక్కకుండా చేస్తున్న పాలకుల విధానాలపై పోరాడాలని అన్నారు. గ్నత లో కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా రక్త తర్పన చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ఎలాంటి చర్చలు లేకుండా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించటం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. కనీస వేతనాల పెంపు కోసం, పని స్థలాలలో వేధింపులు, వేతనాల కోతకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని జరుగుతున్న పోరాటాలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా కలిసి మెలిసి ఐక్యంగా శ్రమ చేస్తున్న కార్మిక వర్గాన్ని కులాల పేరుతో మతాల పేరుతో రెచ్చగొడుతూ విభజిస్తున్న కుటిల రాజకీయాలపై,కుల, మతతత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను సవరించి గెజిట్ విడుదల చేయకుండా కాలయాపన చేయడం పెట్టుబడిదారి పారిశ్రామికవేత్తల శ్రమదోపిడికి వత్తాసు పలకడమేనని అన్నారు. రాష్ట్రంలో వివిధ వర్గాల కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు.పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, అడ్డూరి రాజు, అర్షం అశోక్, సంగినేని సతీష్ తదితరులు ప్రసంగించారు. అనంతరం టి యు సి ఐ వరంగల్ హన్మకొండ జిల్లానూతన కమిటీని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అడ్డూరి రాజు, ఉపాధ్యక్షులు సంగినేని సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్షం అశోక్, సహాయ కార్యదర్శిగా ఉడుతల సూరయ్య, కోశాధికారిగా గబ్బేట దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా సాబీరీకానీ మోహన్, బెల్లంకొండ కర్ణాకర్ ఉసిల్ల రాజయ్య,బానోతు లాలు,బొట్టు వెంకన్న,బొమ్మకంటి యుగేందర్, నక్క మల్లేశం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. అనంతరం పలు కార్మిక, ప్రజా సమస్యలపై తీర్మానాలను ఆమోదించడం జరిగింది.




## ధర్మసాగర్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ధర్మసాగర్ డిసెంబర్ 23 ( ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో ఏసు చేయుచున్నారు పరిచర్యలు సంఘ కాపరి బొడ్డు చిన్న ప్రభుదాస్ అధ్యక్షతన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ కాపరి బొడ్డు చిన్న ప్రభుదాస్ మాట్లాడుతూ క్రైస్తవం అంటే మతం కాదు అని జీవితానికి దారి చూపించే మార్గమని పూర్తి బైబిల్ సారాంశము నిన్ను నీవు ప్రేమించుకొనునట్లే నీ పొరుగు వారిని ప్రేమించడమని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా విచ్చేసి మాట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ కలిగి ఐక్యతతో జీవించడం అని ప్రేమతో ఏదైనా సాధ్యమని ఎక్కడ లేని ఐక్యత ధర్మసాగర్ గ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవిస్తారని ఆ విధంగానే జీవించాలని అన్నారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా బొడ్డు చిన్న ప్రభుదాస్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి పేదలకు దుస్తులు ఆహారం పంపిణీ చేశారు.క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ కూనూరు రాజు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాలిగపు దుర్గయ్య ఉపసర్పంచ్ కొంతం కొమరమ్మ బి ఆర్ ఎస్ నాయకురాలు జుబేదాలాల్ మహమ్మద్ పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ వార్డు మెంబర్లు పాస్టర్లు ధర్మసాగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నా చర్చిలు ఐక్య క్రిస్టమస్ వేడుకలు

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23**



సర్పంచ్, సహేంద్ర ,తహసిల్దార్ ఎం శ్రీనివాస్రాయపర్తి : మండల కేంద్రంలో మన్నా చర్చి లో ఐక్య క్రిస్మస్ వేడుకల్లో భాగంగా రాయపర్తి గ్రామ నూతన సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి, మండల తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ పాల్గొని సెమీ క్రిస్టమస్ వేడుకల్లో సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి ఎం శ్రీనివాస్ కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎం శ్రీనివాస్ సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి మాట్లాడుతూ మహిమాన్వితుడైనా ఏసుక్రీస్తు బోధనలు అనుసరిసాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమించుకుంటూ ఎదుటి మతాన్ని గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగు ప్రార్ధనలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఐక్య క్రిస్టమస్ పాస్టర్లు నూతన సర్పంచ్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మన్నా చర్చి పాస్టర్ నెల్సన్, మండల ఐక్య క్రిస్టమస్ పాస్టర్లు పాల్గొన్నారు.

## నన్ను నమ్మి ఓటేసిన ప్రతిఒక్కరికి నేను తోడుంటా

**కాజిపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**



వరదలొచ్చిన 24 గంటల్లోనే చర్యలు చేపట్టం ఎమ్మెల్యే నాయిని. కాజిపేట్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47వ డివిజన్ ప్రాంతంలోని మోంథా తూఫాన్ బాదితులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి క్రుశి, నెస్లే బాస్కోనెట్ వారి సౌజన్యంతో రేషన్ పంపిని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందిఆ తర్వాతా నష్టపోయిన ప్రతి కుటుంబాని నెలకు సరిపడ రేషన్ ఇవ్వడం,కుటుంబానికి 15వేల రుపాయలచొప్పున పరీహారం ఇవ్వడంజరిగింది.అంతేకాకుండా ఇవాలా కొన్ని కంపెనిలకు లెటర్ పెట్టి వాల్లతో మాట్లాడి ప్రత్యేక చోరవతో మీకు ఒక్కొక్కరికి పదిహేను వందల రూపాయల సరుకులు అందజెయ్యడం జరుగుతుంది.ఈ వరద నష్టం కట్టలు తెగిన చెరువుల వల్ల జరిగిందే తప్పా వేరె కాదు ఇకముందు ఇలాంటి నష్టం కూడా జరగకుండా చర్యలు చేపడుతున్నాం, నన్ను నమ్మి నాకు ఓటు వేసిన ప్రతిఒక్కరికి నేను తోడుంటా అనిఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు డివిజన్ ప్రెసిడేంట్లు, డివిజన్ ఇంచార్జులు,మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23 రాయపర్తి:**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ లో ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ ఓరల్ ఛాంపియన్షిప్ గా జోన్ ఫోర్ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత, ఉపాధ్యాయుల బృందం వారిని అభినందించారు. వాలీబాల్ పోటీలో సిరి చందన, చెస్ లో దిలీషా, హ్యాండ్ బాల్ పోటీలో కీర్తన, వర్షిని తేజ, చందన వర్షిత, కోకో పోటీల్లో లాస్యనందిని, మన్వితలు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే.నాయిని.రాజేందర్ రెడ్డి

**కాజిపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**



వరంగల్కాథలిక్ డయాసీస్ అడ్మినిస్ట్రేటర్, ఫాదర్,దుగ్గెంపూడి.విజయపాల్ రెడ్డిని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు,నాయిని. రాజేందర్ రెడ్డి మంగళవారంమ ర్యాదపూర్వకంగా,కలుసుకున్నారు.ఈ సందర్భంగాఎఎ మ్మెల్యే,నాయిని .రాజేందర్ రెడ్డి,ఫాదర్,విజయపాల్ రెడ్డికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఫాదర్ విజయపాల్,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ విజయపాల్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డినిఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి.శ్రీనివాస్ రావు,వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మార్క విజయ్,ఫాదర్ కె.జోసెఫ్,ఫాదర్,అను కిరణ్, ఫాతిమా కేథడ్రల్ చర్చ్ ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మేధావి పీవీ

**మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి**

**డిసెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా బాలసముద్రం కార్యాలయంలో మంగళవారం భారత రత్న పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రవాన్ని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ పీవీ తెలంగాణకు గర్వకారణం అన్నారు. పీవీ దేశ ప్రధానిగా సేవలందించడమే కాకుండా, భారత దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత పీవీ కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జానకిరాములు, దూలం వెంకన్న, సల్వాజి రవీందర్ రావు, సురాసి మహేష్, మహ్మద్ గౌస్ ఖాన్, పోగుల రమేష్, వరుణ్, ఎండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీ కొట్టి వ్యక్తి మృతి

**హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన పంజాల చరిత కుమార్(27) తండ్రి పంజాల భూపాల్ టిప్పర్ ఢీ కొట్టిన సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందినట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరా లు తెలిపాడు. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం దేవన్నపేట నుంచి టీఎస్ 03 ఈ యు 9125 నంబరు గల హీరో హోండా యాక్టివా ద్విచక్ర వాహనంపై వస్తున్న చరిత కుమార్ ను నిరూప్ నగర్ తండ సమీపంలో అతివేగంగా,జాగ్రత్తగావస్తున్న టీజీ25 టి0799 నంబర్ గల టిప్పర్ ఢీకొట్టడంతో చరిత కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపాడు. మృతుడి తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చేరా లు తెలిపాడు.

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు ఎం సి పి ఐ (యు)

*గీసుగొండ ప్రభాతవార్త :*

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఎంసీపీఐ (యు) డిమాండ్ చేసింది. గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామంలో



వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన "వీబీజీ రాం బిల్లు"కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి మాట్లాడుతూ, ఉపాధి హామీ పని దినాలను కనీసం 125 రోజులకు పెంచాలని, వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాలని కోరారు. వెంటనే బిల్లును రద్దు చేసి పథకానికి పూర్తి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యు) నాయకులు గీసుగొండ మండల కార్యదర్శి ఖికనకం సంధ్య, సహాయ కార్యదర్శి గూడ సురేష్, మండల కమిటీ సభ్యులు ,డివిజన్ కమిటీ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై కేంద్రం కుట్ర**

**ప్రేదల కు తిండి పెడుతున్న ఉపాధి ని దూరం చేయొద్దు**

**కేంద్ర ప్రభుత్వం పై నిరసన తెలిపిన వామపక్ష పార్టీలు**

*వరంగల్ సిటి డిసెంబర్23 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్ర లో కేంద్ర ప్రభుత్వం ఉందని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకువచ్చి ఉపాధి హామీ పథకం పేరు మార్చి పేదలకు ఉపాధి ని దూరం చేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు.కేంద్రం తీసుకువచ్చిన వికాసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని ఎంసిపిఐ(యు),సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ హెడ్ పోస్టాఫీసు సెంటర్ లో వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం చట్ట ప్రతులను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దరపు రమేష్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్ట బద్ధ హక్కును తీసివేసే కుట్ర జరుగుతోందని అన్నారు.అందు లో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ రోజుగార్ అజివిక మిషన్ గ్రామీణ్ (విబిజిర్నాజి) చట్టాన్ని తీసుకువచ్చిందని తక్షణమే ఆ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకు తీవ్రమైన నష్టం చేకూరుతుందని అన్నారు.రాజ్యాంగం లోని 41 వ అధికరణ ప్రకారం ఉపాధి హక్కు కు అనుగుణంగా 2005 సంవత్సరంలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.గత 20 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా పేదలు ఉపాధి పొందుతూ జీవన భృతి కొనసాగిస్తున్నారు.100 రోజులు పని దినాలను 200 రోజులకు పెంచి,పెరిగిన ధరలకు అనుగుణంగా దినసరి కూలీ డబ్బులు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఉపాది కల్పించేది పోయి కేంద్రం వి బి జి రామ్ జి పేరుతో అనేక ఆంక్షలతో చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమం లో వామపక్ష పార్టీల నాయకులు,కార్యకర్తలు, ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

*నడికూడ, డిసెంబర్ 23,ప్రభాతవార్త:*

కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఇటీవలే జరిగిన సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన నడికుడ



మండలం పులిగిల్ల,వరికోల్, నర్సక్కపల్లి గ్రామాలకు చెందిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి పూల బొకే అందచేసి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ..ఎన్నికలవరకే పార్టీలని,తర్వాత పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధే లక్ష్యంగా కృషిచేయాలన్నారు.మీపై ప్రాల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం యజమాని నుండి రక్షించండి

*వరంగల్ సిటి డిసెంబర్23 ప్రభాతవార్త*

బులియన్ మర్చంట్ యజమాని నుండి నన్ను రక్షించాలని గుమస్తా గా పని చేస్తున్న ఓ వ్యక్తి అధికారులను వేడుకున్నాడు.వరంగల్ బులియన్ మర్చంట్,రత్నా జ్యువెలర్స్ యజమాని వద్ద దాదాపు 20 సంవత్సరాలుగా గుమాస్తా గా పని చేస్తున్నాని ఏలాంటి కారణాలు లేకుండా



ఉద్యోగం నుండి తొలగించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు ఆరోపించారు. నన్ను,నా కుటుంబాన్ని రోడ్డు పాలు చేశారని కార్మిక సంఘాల నాయకుల తో తన ఆవేదన వ్యక్తం చేసుకున్నట్టు సమాచారం.సర్వీసు బోనస్ అడుగుతే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్,డి సి ఎల్,జెసిల్,ఏసీల్ అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన న్యాయం జరగలేదని తెలిపారు.రోజు కూలీ పని చేసుకొని జీవించే నాకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు.నాపై కక్ష కట్టిన బంగారం షాపు యజమాని పై లేబర్ డిపార్ట్మెంట్ చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని బాధితుడు సంతోష్ కుమార్ వేడుకున్నారు.

# కెవికె లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

*వరంగల్ సిటి డిసెంబర్23 ప్రభాతవార్త*

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు లో జాతీయ రైతు దినోత్సవం వేడుకల్లో కెవికె అధిపతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ బిందు మాధురి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతులే దేశానికి వెన్నుముక వ్యవసాయ రంగంలో పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థ వినియోగం,సుస్థిర వ్యవసాయ యాజమాన్యం అత్యంత అవసరం అని తెలిపారు.ఈ ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామీణ ఉపాధి,జీవనోపాధి కార్యక్రమం యొక్క అవశ్యకత 125 రోజులు పని రోజుల భద్రత పెంపు గురించి రైతులకు వివరించారు.ఈ పథకం ద్వారా రైతులు కూలీలను ఉపయోగించుకొని గ్రామాలలో నీరు మరియు నేల సంరక్షణ,నీటి కుంటల వసతి,వ్యవసాయ నీటి కాల్వల నిర్వహణ వంటి పనులు చేసుకోవాలని సూచించారు. రైతులు వాతావరణ అనుకూల వ్యవసాయం,సమగ్ర పంట యాజమాన్యం,తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే సాంకేతికతలు అనుసరించాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు నూతన పద్ధతి పంటల పై అవగాహన అందిస్తుందని పేర్కొన్నారు.అనంతరం షెడ్యూల్ కులాల రైతులకు కోళ్ళను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌమ్య,రాజు, సాయికిరణ్, గణేష్,యంగ్ ప్రొఫెషనల్ హర్ష రెడ్డి, సాయిచంద్, రైతులు పాల్గొన్నారు.







# సహకార సంఘాల ఎన్నికల రద్దుతో రైతులకు తీరని అన్యాయం

**తెలంగాణ రైతు సంఘం.**

**ప్రజాస్వామ్య హక్కులు కాలరాసి రైతుల ఐక్యతను దెబ్బతీస్తున్న ప్రభుత్వం:**

*గీసుగొండప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలను రద్దు చేసి నామినేట్ పోస్టుల విధానాన్ని అమలు చేయడం వల్ల నిజమైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇది రైతుల ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసే నిర్ణయమని "తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ "తీవ్రంగా విమర్శించారు. గీసుగొండ మండలం ఊకల్ సహకార సంఘం వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో ఆయన మాట్లాడుతూ!! 1964లో రైతులను బలపరచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం, దేశానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయని, ఆ ఖిమూల స్ఫూర్తినే ఖినేటి ప్రభుత్వ నిర్ణయాలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఊకల్ (హావేలి) సహకార సంఘం 1980లో 13 గ్రామాలతో ప్రారంభమై, రైతుల ఐక్యతతో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. అద్దె భవనంతో మొదలైన సంఘం, రైతుల కృషితో 10 ఎకరాల భూమి కొనుగోలు చేసి సొంత భవనం నిర్మించడంతో పాటు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు, పంట నిల్వ కోసం 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు, పత్తి ప్రాసెసింగ్‌కు జిన్నింగ్ మిల్ ఏర్పాటు చేసి రైతులకు నేరుగా లాభం చేకూర్చిందన్నారు. పంట కొనుగోళ్లలో వచ్చిన లాభాలను "బోనస్‌గా" రైతులకే పంచడం, రుణాలు అందించడం ద్వారా 1992 వరకు రాష్ట్రస్థాయిలో అవార్డులు కూడా పొందిందని తెలిపారు. అయితే, కొంతమంది రాజకీయ నాయకుల జోక్యం, నామినేట్ పాలన వల్ల నేడు ఈ సహకార సంఘాల ఉనికే ప్రమాదంలో పడిందని, దీని వల్ల రైతులకు సేవలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును రైతుల నుంచి లాక్కోవడమే అని స్పష్టం అవుతుంది. వ్యవసాయ మార్కెట్ల మాదిరిగా, సహకార సంఘాల్లోనూ నామినేటెడ్ పోస్టుల విధానం కొనసాగితే నిజమైన రైతులు నిర్ణయ ప్రక్రియ నుంచి పూర్తిగా తప్పించబడతారని, ఇది "రైతులను యూనిట్‌గా లేకుండా చేసే కుట్ర" అని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలనే అనుసరిస్తోందని విమర్శించారు. కావున, నామినేట్ పోస్టుల విధానాన్ని వెంటనే ఉపసంహరించుకుని, రైతులు




యూనిట్‌గా ఏర్పడిన డివిజన్లను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా, వ్యవసాయంపై ఆధారపడి జీవించే నిజమైన రైతులకే సహకార సంఘాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పష్టంగా కోరింది.

# మీ డబ్బు.. మీ హక్కు అంశంపై క్లెయిమ్‌సెటిల్‌మెంట్ శిబిరం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ - డీఎఫ్ఎస్), తెలంగాణ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ), తెలంగాణ ఆదేశాల మేరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)సమన్వయంతో మీ డబ్బు – మీ హక్కు" అంశంపై ప్రత్యేక అవగాహన, క్లెయిమ్ సెటిల్‌మెంట్ శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకులు, బీమా సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న అనాధరించబడిన డిపాజిట్లు, బీమా మొత్తాలు, ఇతర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే వాటి పరిష్కారాన్ని సులభతరం చేసే ప్రధాన ఉద్దేశంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ డిపాజిట్లు, బీమా క్లెయిమ్‌లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు తదితర అనాధరించబడిన ఆర్థిక ఆస్తులకు సంబంధించి హక్కుదారులు, చట్టబద్ధ వారసులు



ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా సంస్థలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమ కాలంలో బ్యాంకు అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం అందించి, గరిష్ఠంగా క్లెయిమ్‌ల పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వ్యక్తిగత ఖాతాలతోపాటు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఖాతాలు కూడా ఈ కోవలోకి వస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కారం సాధించాలని సూచించారు. ఈ శిబిరంలో ఎల్ఐసీ సహా పలుబ్యాంకులు, బీమా సంస్థలు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, అనాధరించబడిన డిపాజిట్లు, బీమా క్లెయిమ్‌లపై సమగ్ర సమాచారం అందించాయి. క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియలను వివరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయగా, క్లెయిమ్ దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో ఉంచారు. ప్రజలు తమ గుర్తింపు పత్రాలు, ఖాతా వివరాలతో కౌంటర్లను సంప్రదిస్తే అవసరమైన సమాచారం సులభంగా పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొంత మంది ఖాతాదారులకు క్లెయిమ్ పరిష్కార పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ తరపున 32లక్షల రూపాయలు, వివిధ బ్యాంకుల ద్వారా 28లక్షల రూపాయలు మొత్తం 60లక్షలు రూపాయలు ఇప్పటివరకు సెటిల్ చేసినట్లు ఎల్‌డీఎం మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి. చారి, చీఫ్ మేనేజర్, ఎస్ఎల్‌బీసీ, హైదరాబాద్, ఎస్. గోమతి, ఏజీఎం, ఆర్‌బీఐ, ఆశాలత, ప్రాంతీయ మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ప్రజలు హాజరయ్యారు.

# సేంద్రియంవైపు రైతులను ప్రోత్సహించాలి

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రఘునాథపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త

రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించినప్పుడే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతువిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ కొత్తరకం విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పత్తిసాగు, ఉత్పత్తి పెంచడానికి రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి ఏర్పాటు చేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి ప్రతీసంవత్సరం ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పటికి ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదన్నారు. పత్తిలో అధికసాంద్రత పాటిస్తే ఎక్కువ దిగుబడి వచ్చేఅవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్న సలహాలను రైతులు పాటించాలని



సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీలు బోనస్లు ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలతో ఏడాదిలో ఒక ఎకరానికి 20వేల వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలని అప్పుడే వ్యవసాయం క్షేత్రంలోని వాస్తవ పరిస్థితులపైన అవగాహన కలుగుతుందని సూచించారు. రైతులు ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని తెలిపారు. రైతులు ఎక్కువగా మరి పత్తి మొక్కజొన్న వంటి పంటలనే ఎక్కువగా వేస్తున్నారని అలా కాకుండా ఆకుకూరలు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పంటలను కూడా పండించాలని అన్నారు.

- సేంద్రీయ వ్యవసాయానికి రైతులు అధికప్రాధాన్యత ఇవ్వాలి..: కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

సేంద్రియ వ్యవసాయానికి రైతులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. అధిక సాంద్రతతో పత్తి పంటను పండించేందుకు అవసరమైన సలహాలు సూచనలను శాస్త్రవేత్తలు రైతులకు తెలియజేయాలని అలాగే పత్తి పంటకు వచ్చే తెగుళ్ల నివారణకు సేంద్రీయ పద్ధతులను అనుసరించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అధిక ఎరువులు క్రిమిసంహారక మందులు వాడటం వలన ఎదురయ్యే ఇబ్బందులను రైతులకు వివరించాలని తెలిపారు. ప్రధాన పంటలతో పాటు రెండో పండగ రాగులు, సజ్జలు జొన్నలు వంటి చిరుధాన్యాలను పండించాలని తెలిపారు. అవసరం మేరకు మాత్రమే యూరియాను ఉపయోగించాలని అధికమవుతాదిలో యూరియాను వాడటం వల్ల భూమి సాంద్రత కోల్పోతుందని తెలిపారు. ఎవరి యొక్క బదులు నానో యూరియాను రైతులు ఉపయోగించాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కిసాన్ మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మాసంపల్లి లింగాజీ, సర్పంచ్ బొమ్మ రమేష్, మాజీ పీఏసీ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, కావటి భాస్కర్, గాది మహేందర్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గర్భిణీ- శిశువు ఆరోగ్యంపట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

జనగామ టౌన్, ప్రభాతవార్త

ప్రతీ గర్భిణీ, శిశువు ఆరోగ్యంపట్ల వైద్యాధికారులు బాధ్యతయుతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఐడీఓసీ లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం శిశు, మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శిశు, మాతృ మరణాల కేసులను సమగ్రంగా సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలపై కలెక్టర్ వైద్యాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతు జిల్లావ్యాప్తంగా మాతృ, శిశు ఆరోగ్య సేవలను బాధ్యతాయుతంగా అమలు చేయాలని, ఆరోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అధిక ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించడం, సంక్లిష్ట కేసులను సమయానికి రెఫర్ చేయడం, గర్భధారణ ముందు, సమయంలో, అనంతర సేవలను మరింత బలోపేతం చేయడం, అలాగే వంద శాతం సంస్థాగత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఔషధాలు, పరికరాలు, 24 గంటలు సిబ్బంది అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాలు, రిఫరల్ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలని సూచించారు. నివారించగలిగే మాతృ, శిశు మరణాలను అడ్డుకోవడంలో సంబంధిత అధికారులు, సిబ్బంది బాధ్యతవహించాలని, ఆ తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. మల్లికార్జున రావు, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా గోపగోని శ్రీధర్‌గౌడ్





నర్మెట, డిసెంబరు 23 ప్రభాతవార్త :

సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కాంగ్రెస్ బలపరిచిన నర్మెట సర్పంచి గోపగోని శ్రీధర్ గౌడ్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ అధ్యక్షతన నర్మెట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 8మంది సర్పంచులు శ్రీధర్‌గౌడ్ కు మద్దతు తెలిపి ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భూక్య శంకర్‌నాయక్, చెవుల కుమార్, మాలోత్ బుజ్జి, ధరావత్ రాజమణి, ప్రధాన కార్యదర్శిగా బానోత్ బాలాజీ, మూన్నావత్ అరుణ రేఖ కోశాధికారిగా మోనిక ఎన్నికయ్యారు. కొమురవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో ఉప సర్పంచ్ కొలేపాక స్వామి, మండల నాయకుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్, కళ్యాణ మురళి, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, భూస అంజయ్య, చెవుల పరశురాములు, వంగ భూపాల్‌రెడ్డి, కోట నాయక్, గొట్ట రాజశేఖర్, బండి అశోక్, భైరగోని సురేందర్, బాలరాజు, శ్రీనివాస్, గొల్లపల్లి భానుచందర్, కన్నెబోయిన రామకృష్ణ, తీగుళ్ల భూపతిరెడ్డి, అంజయ, ఇనుగోల రవీందర్ రెడ్డి, గోపగోని సుదర్శన్, కొలెపాక స్వామి, రాజు, నరేష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ 1.01లక్షల విరాళం



బచ్చన్నపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :

రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణంలో భాగంగా నిడిగొండ సాయమ్మ- నరసింహులు దంపతుల కుమారుడు నిడిగొండ శ్రీకాంత్ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,01,116 (ఒకలక్ష ఒకవెయ్యి నూట పదహారు)లు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, ఆముదాల మల్లారెడ్డి, నాచగోని సిద్దేశ్వర్, సుంకే కనకయ్య, నల్ల రవీందర్‌రెడ్డి, నర్మెట చంద్రమౌళి, పైసా నాగరాజు, పెరుమండ్ల యాదగిరి, నర్మెట రాములు, నర్మెట్ట ఆంజనేయులు, తరిగొప్పుల రాములు, నర్మెట్ట కనకయ్య, నేరెల రమేష్, సుంకే నరసయ్య, కొయ్యడ కనకయ్య, కొన్నె యాదగిరి, బింగి రవి, బింగి సాయిలు, చిమ్మసిద్దులు, చిమ్మ మహేష్, ఒగ్గ కనకయ్య, ఒగ్గు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం అప్పగింత

తరిగొప్పుల, డిసెంబరు 23 ప్రభాతవార్త :



మండలం లోని అక్కరాజుపల్లి గ్రామంలో 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రాన్ని నూతనంగా నిర్మించేందుకు గ్రామంలోని 152 సర్వే నెంబర్‌లో గల స్థలాన్ని రెవిన్యూ అధికారులు ఆర్ఐ అంథ్రయ్య, విద్యుత్ అధికారి ఏఈ నాగేందర్ కు గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఏ ఈ నాగేందర్ మాట్లాడుతూ మండలకేంద్రం సబ్‌స్టేషన్ నుండి అక్కరాజుపల్లి గ్రామానికి అందుతున్న విద్యుత్ సరఫరాలో తరచూ సాంకేతిక సమస్యలు ఏర్పడుతుండడంతో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు గ్రామంలోనే సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, గోరంతల వీరన్న, జొన్న గోని నరసింహులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి

నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు డాక్టర్ గొలనకొండ వేణు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం రోజున సికింద్రాబాద్, సంగీత్, ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన రావడానికి ప్రతి ఒక ఆర్టీసీ ఉద్యోగి క్రియాశీలకంగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. 90 శాతం పూర్తయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో సీఎం రేవంత్ రెడ్డి విలీనం అమలు తేదీని సగర్వంగా ప్రకటించాలని విజ్ఞప్తి వేశారు. అధిక శాతం అనారోగ్యానికి గురవుతున్న ఆర్టీసీ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి స్మార్ట్ హెల్త్ కార్డు జారీ చేయాలని అన్నారు. సంపూర్ణ ఉద్యోగ భద్రత సైతం కల్పించాలన్నారు. ఆర్టీసీ బీసీ



ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన ఈ. నిరంజన్ కు, నిరంతరం బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందించి వేణు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సంపేట వార్త

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఓపి రిజిస్టర్, ఫార్మసిస్ట్ గది, ప్రసవాల గదిని చూశారు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్న పిల్లలకు టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. టీబీ, క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, రాజేష్, భరత్ కుమార్, పృధ్విరాజ్, హెచ్ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, సూపర్వైజర్స్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యా సంస్థలో జాతీయ రైతు దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

దేశానికి వెన్నెముక లాంటి వ్యక్తి రైతు అని గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. డిసెంబర్ 23 న జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజీ ప్రైమరీ స్కూల్ లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి ని, విద్యార్థులు రైతు వేశాదరణ తో, మహిళా రైతు వేశాదారణతో పాఠశాల నుంచి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. జై జవాన్..జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల



వ్యవసాయ శాఖ అధికారి క్రిష్ణ తో పాటు పలువురు రైతులను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ దేశ ప్రజలకు సేవ చేయడానికి జవాన్ ఎంత ముఖ్యమో దేశ ప్రజలకు అన్నం అందించే రైతు అంతే ముఖ్యమన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మన బ్రతకడానికి తయారు చేస్తున్నారని రైతు ల సేవలను కొనియాడారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు వ్యవసాయం గురించి, రైతుల కష్టాలు తెలుసుకోవాలని సూచించారు. అన్నం పెట్టే రైతన్న ను ప్రతిఒక్కరూ గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి పాఠశాలల ప్రిన్సిపాల్ లు కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, రాజేష్, మిధున్ ,సౌజన్య, సలహాదారులు మోతె సమ్మి రెడ్డి, హెచ్ ఆర్ మోతె ఇంద్ర సేనా రెడ్డి, ఉపాధ్యాయినిలు ఆస్య, జాగృతి, కుండె అనిత, నూకల నాగలక్ష్మి, దేవిక, కావ్య, రాధిక, యాంకి, కోమల , ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో నట్టల నివారణ మందులు వేయించాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



వ్యాధులు రాకముందే గొర్రెలకు మేకలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించాలని మండలంలోని లింగాపురం గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు అన్నారు. గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నూతన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా పశుసంపదపై ఆధారపడి ఉంటారన్నారు. ఇలాంటి శిబిరాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపతి అవంతి షిప్ సొసైటీ అధ్యక్షుడు యాదనాల కట్టయ్య, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వి మల్లారెడ్డి, గోపాల మిత్రులు మధుకర్, ప్రసాద్, యాదవ సంఘం అధ్యక్షులు రాజబోయిన ధూడేలు రైతులు పాల్గొన్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పశుసంపదను పెంపొందించుకోవాలని స్థానిక సర్పంచ్ కొలుగూరి సుజాత అన్నారు. మండలం లోని రేకంపల్లి గ్రామంలో మంగళవారం గొర్రెలకు నట్టల మందు పంపిణీ చేశారు. అనంతరం గొర్రెలకు నట్టల మందును వేశారు. జీవాలకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈకార్యక్రమంలోపశువైద్యాధికారిబాలాజీ,సిబ్బంది, పాల్గొన్నారు.

## సర్పంచిని సన్మానించిన ఆలయ చైర్మన్



ఖానాపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారావుపేట శివరామ క్షేత్రంలో మంగళవారం నూతనంగ ఎన్నుకోబడిన సర్పంచ్ మాద్రాజు వెంకన్నని, ఉప సర్పంచ్ పెండ్లి రాజును ఆలయ నిర్మాణ కర్త, చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు ఆలయ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని శాలువతో ఘనంగా వేద మంత్రాలు ఆశీర్వాదంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యతలు కోదాటి వెంకటేశ్వర్రావు, పల్లెపాటి సంపత్ రావు, అడ్డూరి మోహనావు, కత్తుల మాధవరావు, తక్కలపల్లి కరుణాకర్, తక్కల పెల్లి ప్రవీణ్, కత్తుల సంపత్‌రావుతో, ఆలయ కమిటీ సభ్యులతోపాటుభక్తులు పాల్గొన్నారు.

## గాయపడ్డ బాధితుడికి పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

ఇరు పార్టీల పరస్పర దాడులతో గాయపడిన బాధితుడిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. చెన్నారావుపేటలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరణ సందర్భంగా కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తోపులాటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు వనపర్తి శోభన్ గాయపడిన విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి పరామర్శించారు. బాధితుడికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో అమీరొద్దీన్, కన్నం సందీప్, వినోద్ పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 40వ అన్న ప్రసాద వితరణ

నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 25వ మండల పూజ మహోత్సవంలో రజోత్సవాలు సిల్వర్ జూబ్లీ ఘనంగా జరుపుతున్న సందర్భంలో ప్రసాద వితరణ బాధ్యులుగా పెండ్యాల మమతా రాజు, నాచినపల్లి సర్పంచి బాల్నే మూర్ధావతి బాలలింగం, బానోతు పద్మ శ్యాంసింగ్, ఎల్ఐసి ఆఫీసర్ కీసర పెల్లి సత్యనారాయణ జయ, నందిని మెస్ పెండ్లి అర్జున్ శ్రీలత, రాజబోయిన స్వామి తల్లి వనమ్మ లు అన్న ప్రసాద ఇతర చేయగా భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ గుప్తా, అధ్యక్షుడు సైప సురేష్, రవి, మల్యాల రాజు, చెంచారావు, దేశి రాము, స్వాములు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి

నెక్కొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త



ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చునని పశు వైద్యాధికారి మమత అన్నారు. గొర్రెలు, మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామాంచాయితీ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యవసాయంతో అధిక దిగుబడులు

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

రైతులు సుస్థిర వ్యవసాయంతో సాగు చేస్తే అధిక దిగుబడిలో వస్తాయని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం భాస్వరాన్ని కలిగించే ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహసాయినిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకు కషాయాలతో పిచికారి చేస్తే మేలైన పంటలు వస్తాయన్నారు. భూసారం పెంపు కోసం ఆవు పేడ మూత్రం పంటలపై పిచికారీ చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు.

## తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త

గిరిజన తండాలు ఆదివాసి పల్లెల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రటరీ భూక్య వీరన్న నాయక్ అన్నారు. మండలంలోని కల్ నాయక్ తండ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లావుడియా తిరుపతి, ఉప సర్పంచ్ లావణ్య స్వామి, వార్డ్ మెంబర్లు కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆంబోతు గోవిందు, మోనిక, వీరస్వామి, ఆంగోతి రవి, దేవ్ సింగ్, రమేష్, బద్రు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి

బొగ్గు ఉత్పత్తితో ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలకం

సింగరేణి 137వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

వేడుకలకు హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు





**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక సింగరేణి అని, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలకపాత్ర పోషిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం సింగరేణి కాలరీస్ 137వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లిలోని సింగరేణి జీఎం కార్యాలయంలో భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు కార్మికులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. జీఎం కార్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎమ్మెల్యే, జీఎం పూల వేసి నివాళు లర్పించి, కంపెనీ జెండావిష్కరణ చేశారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సింగరేణి సంస్థ వెన్నెముకలా నిలుస్తుందని, కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ ఆధునీకీకరణ, సాంకేతిక అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ, దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి మరింత ప్రగతి సాధించేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్తు కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాకుండా లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందని, కార్మికుల అహర్నిశల కష్ట ఫలితంగా ఇంతటి ఉన్నత స్థాయికి చేరుకుందన్నారు. అనేక దశాబ్దాలుగా సింగరేణి సంస్థ దేశానికి అవసరమైన బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తుందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. భవిష్యత్తులో భద్రత ఉత్పాదకత పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములు ఐ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ప్రమాద రహిత పని వాతావరణంలో పని చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉద్యోగులు, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వెల్ బేబీ షో తదితర పోటీలలో గెలుపొందిన వారికి అతిథులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, సింగరేణి అధికారుల సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎండి నజీర్, ఐ ఎన్ టి యు సి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, శ్రావణ్ కుమార్, సాధన్ , సందీప్ కుమార్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధునాతన టెక్నాలజీ వైపు అడుగులు వేయాలి

ఎస్బీఐ వరంగల్ రూరల్ ఏజీఎం ఏ.ఎన్.వి సుబ్బారావు



**రేగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** వ్యవసాయంలో పాతవిధానాలను కాకుండా, కాలానికి అనుగుణంగా వస్తున్న అధునాతన టెక్నాలజీ వైపు రైతులు ముందుకు సాగాలని ఎస్బీఐ వరంగల్ రూరల్ ఏజీఎం ఏ.ఎన్.వి సుబ్బారావు అన్నారు. మంగళవారం ప్రపంచ రైతు దినోత్సవం సందర్భంగా ఎస్బీఐ ఆధ్వర్యంలో అన్నదాత ఉత్సవం కార్యక్రమాన్ని రేపాక రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయంలో ముఖ్యం గా డ్రోన్ స్ప్రేయర్, హార్వెస్టర్,సోలార్ వంటి పరికరాలను పీఎంజీ ఈపీ స్కీమ్ ద్వారా అందిపుచ్చుకొని రైతులు లాభాల బాటలో సాగాలని పేర్కొన్నారు. ఎస్బీఐ ఎల్లప్పుడు రైతుల ఎదుగుదలకు కృషి చేస్తుందన్నారు. రైతులు రుణాల విషయంలో నిర్ణీత సమయంలో లోగా చెల్లింపులు చేసుకోవాలని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా లోన్ తీసుకొని సరైన సమయంలో రెన్యువల్ చేసుకోవడం వలన ప్రభుత్వం నుండి సబ్సిడీ పొందుతున్న ఐదుగురు రైతులను బ్యాంక్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్బీఐ ఏసీబీ చీఫ్ మేనేజర్ రవి, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్,ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్, సీఎస్పీ పాయింట్ నిర్వాహకులు మడప మమత సంపత్ రెడ్డి, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, గ్రామ సర్పంచ్ గుల్ల స్వప్న తిరుపతి, ఉప సర్పంచ్ వెంగల నర్సయ్య, రిటైర్డ్ ఎంఈఓ పగడాల ఐలయ్య, మాజీ సర్పంచ్ పొనగంటి తిరుపతి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టేకుమట్ల ఎస్సై సుధాకర్ ను సస్పెండ్ చేయాలి

టేకుమట్లలో ధర్నా రాస్తారోకో.. ....

ద్వారక పేట సర్పంచ్ చె లుకాని కళ రవీందర్.





**టేకుమట్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త్హ** టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా పనిచేస్తూ, మహిళా సర్పంచి అనే భావన లేకుండా తనపై అకారణంగా చేయి చేసుకున్న ఎస్సై దాసరి సుధాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ద్వారక పేట నూతన సర్పంచ్ చె లుకాని కళ రవీందర్ సంబంధిత ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని, పోలీసు జులుం నశించాలని, ద్వారక పేట సర్పంచ్ చె లుకాని కళ రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళ రవీందర్ మాట్లాడుతూ నూతన సర్పంచి ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మా ఇంటి వద్ద మేము డిజె సౌండ్స్ పెట్టుకుని సంబరాలు జరుపు కుంటుంటే మా గెలుపును చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ ఐ దాసరి సుధాకర్ మా ఇంటికి వచ్చి అకారణంగా నానా దుర్భాషలాడుతూ మా కుమారుడు రాకేష్ ను, నా భర్త రవీందర్ ను మా ఇంటి వద్ద ఉన్న కొందరు యువకులను విపరీతంగా కొట్టడం జరుగుతుంటే ఎందుకు కొడుతున్నారని నేను మాట్లాడుతున్న క్రమంలో మహిళా సర్పంచి అనే గౌరవం లేకుండా నన్ను కూడా నానా బూతులు తిడుతూ కొట్టడం జరిగిందని సర్పంచ్ చెలుకాని కళ రవీందర్ తెలిపారు. కొందరు కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు విని నా కుమారుడు రాకేష్ ను బెదిరిస్తూ కొట్టడం జరిగిందని ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ద్వారక పేట సర్పంచ్ చెలుకాని కళ రవీందర్ ఉన్నతాధికాలని కోరారు.

**ఇట్టి విషయంపై ఎస్సై దాసరి సుధాకర్ వివరణ కోరగా**

ఇటీవల జరిగిన రెండవ విడత సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం లో ఎలాంటి డిజె సౌండ్స్ గాని, డప్పు చప్పులతో డిజె సాంగ్స్ ర్యాలీలు తీయడం లాంటివి, పెద్ద ఎత్తున శబ్దం వచ్చే బాణాసంచా కాలుస్తూ హంగామా సృష్టించడం లాంటివి పూర్తిగా నిషేధమని జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలు అమలులో ఉన్నాయని, అట్టి ఆదేశాలను బేకాతర్ చేస్తూ ద్వారకపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చెలుకాని కళ రవీందర్, ఇంటి వద్ద డిజె సౌండ్స్ తో హంగామా సృష్టిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు వారి ఇంటికి వెళ్లి డిజె సాంగ్స్ ఆపమని చెప్పామని, ఎంత చెప్పినా వినకపోవడం వల్ల ఉద్రిక్త వాతావరణం దారి తీస్తుందని, మహిళా సర్పంచిని కొట్టడం అని చెప్పడం ఎలాంటి వాస్తవం లేదని స్థానిక ఎస్సై దాసరి సుధాకర్ వివరణ ఇచ్చారు.

# విద్యుత్ షాక్ కు గుర్రై రైతు మృతి



**రేగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మొక్కజొన్న పంటకు నీరు పెడుతూ విద్యుత్ షాక్ కు గుర్రై రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఆర్జీ తండాలో జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అజ్మీర రూప్ల నాయక్ (75) మొక్కజొన్న పంటకు నీరు పెట్టేందుకు వెళ్లి మోటర్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ కు గురయ్యాడు. ఈ సంఘటనలో రైతు రూప్ల నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ రాజేష్ చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అమృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని సర్పంచి రవళి వీరు నాయక్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఏరియా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎంవి రావు, లైసెన్ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర రావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, కార్యదర్శులు మండల శ్రీనివాస్, జనగాం రాయమల్లు, రాంబాబు, రాజశేఖర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎం రమేష్, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర ,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కూల్ ప్రిన్సిపాల్ రాజారత్నం పాల్గొన్నారు.

# కేటీకే 1వ గని ఆవరణలో క్రిస్మస్ వేడుకలు

**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గని ఆవరణలో కొప్పుల రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రేమను పంచడానికి వచ్చాడని దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడని పాస్టర్ డేవిడ్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైజియం తిరుపతి, సేఫ్టీ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి, రవితేజ, సాగర్, యాసిన్, వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్, ఐఎన్టియుసి పిట్ సెక్రెటరీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సున్నితమైన అంశాలపై ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలి




మహబూబాబాద్ టౌన్, డిసెంబర్, 23, ప్రభాతవార్త: సున్నితమైన అంశాలపై ఆడపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు పర్సనల్ హైజిన్ వ్యక్తిగత పరిశుభ్రతపై హవోమా కంపెనీచే సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు అనూష మాట్లాడుతూ అమ్మాయిలకు కౌమార దశలో వచ్చే ఆరోగ్యపరమైన సమస్యలపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. అమ్మాయిలలో హార్మోన్స్ ప్రభావం వల్ల వచ్చే పిసిఒడి, థైరాయిడ్ సమస్యలు, అదేవిధంగా చర్మ సంబంధమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వాటి గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యూనిట్ స్వాతి, శ్రీనివాస్, కుమార్, సాదిక్అలీ, భార్గవి, సృజన, స్వరూప, సురేందర్, నవీన్, రవి, శ్రావణ్, పూర్ణిమ, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ, కంపెనీ సిబ్బంది లావణ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

గార్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



మండలంలోని బుద్దారం గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బోడేపూడి కిరణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాలలో నట్టల వలన బరువు తగ్గడం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర లక్షణాలు కనిపించి సంభవిస్తాయన్నారు. నట్టల మందు త్రాగించడం వలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉండడంతో పాటు రోగనిరోధక శక్తి పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రెల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వి.సురేష్‌కుమార్, సిబ్బంది శేఖర్, చందులాల్, సరిత, సంజీవ్, గొర్రెల పంపెకందారులు పాల్గొన్నారు.

## సారాయి విక్రయిస్తున్న వ్యక్తికి జ్యూడిషియల్ రిమాండ్

మహబూబాబాద్ క్రైమ్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన తండా మల్సూర్ అనే వ్యక్తికి జ్యూడిషియల్ రిమాండ్ విదించినట్లు జిల్లా ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం వివరాలు వెల్లడిస్తూ మల్సూర్ అనే వ్యక్తి ఇంటి వద్ద సారాయి చేసి అమ్ముతుండగా ఎక్సైజ్ ఎస్సైలు అశోక్, మౌనికల ఆధ్వర్యంలో దాడులు చేసి 5లీటర్ల సారాయి, 100కిలోల నల్లబెల్లం స్వాదీనం చేసుకొని 200లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం అతనికి 14రోజుల రిమాండ్ విదించడం జరుగిందన్నారు. ఎవరైనా సారాయి తయారుచేసినా, విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన జోన్ డైరెక్టర్ సాల్మన్‌రాజు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఆర్టీసీ డిపోను మంగళవారం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్‌రాజు సందర్శించారు. ఈ మేరకు ఇటీవల ఆటో డ్రైవర్ దాడి చేసిన ఘటన గాయపడ్డ సుధాకర్ పిరిస్థితిని ఈడీకి వివరించారు. నిందితునికి సరైన శిక్ష పడేలా కేసు నమోదు చేసి డ్రైవర్‌కు న్యాయం జరిగే విధంగా చూడాలని డీఎంకు దిశానిర్దేశం చేశారు. తప్పకుండా బాధ్యత తీసుకొని సుధాకర్ కు న్యాయం జరిగే విధంగా కృషిచేస్తానని డీఎం వివరించారు. ఈడీని కలసిన వారిలో కొత్త నాగయ్య, ఏడీసీలు, గ్యారేజ్ సిబ్బంది, సూపర్‌వైజర్లు, కార్మికులు ఉన్నారు.

## రైతువేధికలో రైతునేస్తం కార్యక్రమం

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ కార్యాలయం నుండి రైతులకు శాస్త్రవేత్తల ద్వారా వరి నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు రైతునేస్తం కార్యక్రమం ద్వారా వివరించారు. మంగళవారం స్థానిక రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ వరి అవశేషాలు కాల్చడం ద్వారా జరిగే నష్టాలను వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగుపై దృష్టిపెట్టాలని తద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, సాగుచేసిన విస్తీర్ణానికి రైతులకు యూరియా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏవో రాంజీ, ఏఈఓలు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తనిఖీలు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్‌గది, కిచెన్ షెడ్, డైనింగ్‌హాల్, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శీతాకాల నేపథ్యంలో పిల్లలకు డైట్ మెనూ ప్రకారం వేడివేడి ఆహారాన్ని అందించాలని, రాత్రి వేళల్లో చలితీవ్రతను తట్టుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని, వేడినీరు అందించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. నూతన టెక్నాలజీని వినియోగించి పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు వారి పరిధిలోని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి తనిఖీలు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపల్, సిబ్బంది ఉన్నారు.

## మండలంలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి

### -మండల వ్యవసాయ అధికారి రాజు

బయ్యారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త: బయ్యారం మండలంలో రబీ పంట కాలంలో వివిధ రకాల పంటల సాగు చేస్తున్న మండల రైతులు యూరియా కోసం గతంలో మాదిరిగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి కే.రాజు మంగళవారం తెలిపారు. మండలంలో రైతుల రబీ పంట కాలం నమోదు ప్రకారం యూరియా ఎంత మేరకు అవసరం ఉందో జిల్లా వ్యవసాయ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. రైతులకు సరిపడా కావాల్సిన యూరియా అందిస్తామన్నారు. మండలంలో మూడు వేల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, మరో రెండు వేల బస్తాలు రానున్నట్లు తెలిపారు. రైతులు గమనించి వ్యవసాయ అధికారులకు సహకరించి తమ వ్యవసాయ పనులు చేసుకోవాలని కోరారు.




## కొత్తపేట సర్పంచ్‌ను సన్మానించిన ఇస్మాయిల్

బయ్యారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్‌గా భూక్య ప్రవీణ్ నాయక్ ఘనవిజయం సాదించారు. ఈ మేరకు బిస్మిల్లా ఫెర్టిలైజర్స్ అధినేత ఎస్.కె ఇస్మాయిల్ కొత్తపేట నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ప్రవీణ్ నాయక్‌ను మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఇస్మాయిల్ ఆకాంక్షించారు.

## రైతులకు జాతీయ రైతుల దినోత్సవం శుభాకాంక్షలు

బయ్యారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని బయ్యారం మండల కేంద్రానికి చెందిన రైతు పుట్టకుంట సత్తిబాబు అన్నారు. దేశం ఆకలి తీర్చేందుకు తమ జీవితాలను అంకితం చేసిన అన్నదాతలందరికి సత్తిబాబు జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతుల దినోత్సవాన్ని జరుపుకుంటారని, రైతుల సంక్షేమానికి అంకితభావంతో కృషిచేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా నిర్వహించబడుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకలాంటి వారన్నారు. ఆహార భద్రతను కాపాడడంలో గ్రామాల అభివృద్ధిలో రైతుల పాత్ర అమూల్యమైందని వర్షాలు, ప్రకృతి విపత్తులు వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ రైతులు దేశానికి ఆహారం అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మండలంలో రైతులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## రిజర్వ్ సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లించాలి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్న ఏకగ్రీవ పంచాయతీల్లో ఏకగ్రీవ పంచాయతీలకు కేటాయించబడిన ఎన్నికల సిబ్బందికి, రిజర్వ్ సిబ్బందికి రెమ్యూనరేషన్ ఇప్పించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ బాధ్యులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరుగబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, ఫీడింగ్ మదర్స్, గర్భిణీ స్త్రీలను ఎన్నికల విదుల నుండి మినహాయించాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గౌరవ పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు సంబందించి స్నాక్స్, స్టడీ మెటీరియల్స్ అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, యాకుబ్, గీత, దేవేందర్, రాజు, ప్రసాద్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

గార్ల, డిసెంబర్ 23, ప్రభాతవార్త: పంట సాగుచేసే రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి జీవ ఎరువులను ఉపయోగించాలని మహబూబాబాద్ జిల్లా ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మండలంలోని సీతంపేట గ్రామంలో ఎం.ఏ.ఓ రామారావుతో కలిసి రైతు బాలాజి సాగు చేసిన మొక్కజొన్న పంటను క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు అయిన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు మితంగా వాడుతూ వాటి స్థానంలో జీవన ఎరువులు ఎన్‌పికే, పాస్ఫో బ్యాక్టీరియా వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో చీడపీడల రహిత అధిక దిగుబడులు సాధ్యమని రైతులకు సూచించారు.

# వినియోగదారుడా..మేలుకో..

## .ఏం చేయాలో తెలుసుకో !

## నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం

## వస్తువు కొనుగోలు చేయడం అవసరం

## వస్తువు నాణ్యతను తెలుసుకోవడం బాద్యత

## వస్తువును కొనుగోలు నష్టపోయిన వినియోగదారులకు

## జిల్లా వినియోగదారుల ఫోరం కొండంత అండ

*నెల్లికుదురు,డిసెంబర్ 23, ప్రభాతవార్త*

మన అవసరాల నిమిత్తం నిత్య జీవితంలో ఎదో ఒక అవసరం కోసం కొనుగోలు చేయడానికి మార్కెట్లు,షాపులకు వెళ్ళి కొనుగోలు చేసుకుని అవసరాలు తీర్చుకోవడం సహజం.నిత్య అవసరాల్లో గుండుసూది నుండి విమానం వరకు మరేదైనా కొనుగోల్లు చేసిన వారి ప్రతి ఒక్కరిని వినియోగదారుడు అంటాం.డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవనం పురష్కరించుకుని



వినియోగదారుల ఫోరంనకు సంభందించిన పలు అంశాలను తెలుసుకొవడానికి ప్రయత్నం చేద్దాం.వినియోగదారులుగా మనం కొనుగోల్లను వేలకు వేల రూపాయలు పోసి వస్తువులను కొన్నప్పుడు సేవల్ని ఉపయోగించుకునే సందర్భాల్లో మోసపోయిన వినియోగదారులు లబోదిబోమనడం సమాజంలో చూస్తునే ఉన్నాం.మోసపోయామని దిగులు చెందటం తప్ప మనం న్యాయం ఏలా జరుగుంది అనే దిశలో ఆలొచించకపోవడం,నాకెందుకులే అని సర్దుకుపోవడంతో మనకు జరిగిన నష్టానికి ప్రయోజం చేకూరదు,అందుకే ఇలా నష్టపోయిన వినియోగదారులకు అండగా నిలపడి,నష్టాన్ని అయా కంపెణీలు,షాపులను మనకకు జరిగిన నష్టాన్ని జమచేసుకోవడానికి కంజుమర్‌ఫోరం అండగా నిలుస్తుంది.ఉదాహారణకు ..ఓ వ్యక్తి కిరాణం షాపుకెళ్ళి ఆయిల్‌ప్యాకేట్ కొంటాడు,ఎక్సు ఫైరీ తేదికి ముందే అప్యాకేట్ పాడైపోయింది.అలాంటప్పుడు మోసపోయయామని బాదపడ్తూ ఉండి పొనక్కర్లేదు,ఈ రోజుల్లో తినే ఆహారం నుండి వేసుకునే దుస్తులు,తొడుక్కునే చెప్పులు ఇలా అన్ని కల్తిలచే వినియోగదారుడు మోసపోతున్నాడు,ఇక డబ్బు నష్టపోయిన మాట దేవుడెరుగు..కానీ మోసపోయామని అలోచించి,ఆలోచించి మానసిక సమస్యలు తెచ్చుకుంటున్నాం,జరిగిన నష్టాన్ని చూస్తు భరించాల్సిన అవసరం వినియోగదారుని అస్సలు లేదు.మోసాలకు అడ్డుకట్ట వేయాలంటే తమ హాక్కులను తెలుసుకుని రక్షణ పొందవచ్చు,అందుకే వినియోగదారుల హక్కులు,బాద్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.నేడు జిల్లా కేంద్రంలో వినియోగదారుల దినొత్సవం జరుపుకుంటున్న సంధర్భంగా వినియోగదారుల జిల్లా సమాచారం కేంద్రం ఇంచార్జీ వింజమూరి సుధాకర్ **'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ....**

వినియోగదారుల హక్కుల రక్షణకోసం భారత ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది,అందులో బాగంగానే వినియోగదారుల సంరక్షణ చట్టం 2019 ప్రకారం...వినియోగదారునికి మోసం జరిగితే కఠినమైన శిక్షలు అమలు చేసేలా భారత ప్రభుత్వం కొత్తచట్టాన్ని తెచ్చిందన్నారు.తప్పుడు ప్రకటనలు,నఖిలీ ఉత్పత్తులు,అన్యాయ పద్దతులను అరికట్టెందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడ్తుందన్నారు.వినియోగదారునికెవ్వరికైనా అన్యాయం జరిగిందనిపిస్తే 1800114000 టోల్ ప్రీ నెంబర్‌కు పోన్‌చేసి ఫిర్యాదు చేయోచ్చునన్నారు.పర్యావరణ పరిరక్షణ చర్యలు తెలంగాణలో టిఎస్‌అర్‌ఈడిసిఓ ద్వార గ్రీన్ ఎనర్జీని ప్రొత్సహిస్తూ పర్యావరణ హితమైన ప్రాధాన్యత ఇస్తుందన్నారు.జిల్లా స్దాయిలో వినియోగదారుల కేంద్రం ఇంచార్జీగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంజుమర్ ఫోరం కార్యకలాపాలు నిర్వహించబడుతాయని,వినియోగదారులకు ఏలాంటి నష్టం వాటిల్లినా కంజుమర్ ఫోరానికి నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయోచ్చునని,వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

**జిల్లా కంజుమర్ కోర్టులో.....**

వినియోగదారుల హక్కులకు రక్షణ కల్పించేందుకు వారు ఎదుర్కునే సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్దానమే వినియోగదారుల సేవాకేంద్రం (కంజుమర్ కోర్టు).ఈ కోర్టుద్వార కోర్టుకు పోకుండానే మద్యవర్తిత్వం ద్వారనే కేసుల పరిష్కారం సత్వరమే జరిగి వినియోగదారులకు సత్వర న్యాయం జరుగుతుంది.

**జిల్లా కంజుమర్ కేంద్రానికి వచ్చిన కేసులు ....**

ఇప్పటి వరకు అనేక విధాలైన ఫిర్యాదులు రాగా,వాటిలో రైతులు విత్తనాల కొని మోసపోయామని సంభందిత కేసులు,చిట్‌ఫండ్సుతో మోసపోయిన వినియోగదారులకు సంభందించిన కేసులు,పెట్రోల్ బంక్‌ల్లో కల్తికి సంభందించిన కేసులు ఇలా అనేక కేసులతోపాటు నిత్యం వినియోగదారులు వినియోగించే కిరాణం షాపుల్లో మోసాలు,వంట గ్యాస్‌లో తక్కువ వస్తుందనే ఫిర్యాదులు,తాము కొనుగోలు చేసిన వస్తువులు నిఖిలివి అని మోసపోయిన బాదితుల నుండి ఫిర్యాదులు ఇలా అనేకం మోసాలకు సంభందించిన ఫిర్యాదులు వస్తునే ఉంటాయి.

**కంజుమర్ కోర్టులో పరిష్కరించబడిన కేసులు ఇప్పటివరకు....**

చిట్‌ఫండ్సులో మోసపోయిన బాదితులకు 20మందికి న్యాయం చేశాం, రైతులు ఆడ,మగ విత్తనాలు (మేల్,ఫిమేల్)కొని మోసపోయిన 10 మంది బాదితులకు,హిరోహాండ షోరూం వ్యాపారంలో మోస పోయిన బాదితులకు,ఇన్సురెన్సు కంపెణీలు,నాణ్యత ప్రమాణాలు లేకుండా అధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాల బాదితులు,కొరిమర్ మోసాలు,ఆన్‌లైన్ మోసాలు,రైతు బీమా బాదితులు 15మందికి ఇలా కంజుమర్ కేంద్రానికి ఫిర్యాదు చేసిన ప్రతి వినియోగదారునికి న్యాయం చేశామన్నారు.సమాజంలో జరుగుతున్న మెసాలు అది,ఇది అని కాకుండా మోసపోయి నష్టం కలిగిన



ప్రతి వినియోగదారుడు ఈ కంజుమర్ కేంద్రాన్ని పొన్‌ద్వారనైనా పోన్‌నెం 9440874432 ఆశ్రయించి న్యాయం అశించొచ్చునని తెలిపారు.



# తొర్రూరు వార్త

## పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

యు.జి.సి. నెట్, టి.జి.సెట్, టి.జి.టేట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, జనవరి 3వ తేదీ నుంచి నిర్వహించాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.వాయిదా వేసిన పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల సవరించిన షెడ్యూల్‌ను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

**- పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా ..:**

యు.జి.సి. నెట్, టి.జి.సెట్, టి.జి.టేట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, జనవరి 3వ తేదీ నుంచి నిర్వహించాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాయిదా వేసిన పి.జి. మూడవ సెమిస్టర్ పరీక్షల సవరించిన షెడ్యూల్‌ను త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

**- ఎంబీఏ ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా..:**

యుజిసి నెట్ టిజి సెట్ టీజీ టెట్ పరీక్షల దృష్ట్యా కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ ఎంసీఏ మూడో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**- హాకీ పురుషుల జట్టు ఎంపిక..:**

కాకతీయ యూనివర్సిటీలో హోరా హోరీగా యూనివర్సిటీ హాకీ మెన్ టీమ్ సెలక్షన్స్ మంగళవారం ఇంటర్ కాలేజీయేట్ హాకీ సెలక్షన్స్ విశ్వవిద్యాలయ క్రీడామైదానం లో జరిగాయి. ఇందులో ఖమ్మం ఆదిలాబాద్ వరంగల్ జిల్లాల నుండి 40మంది హాకీ క్రీడాకారులు పాల్గొన్నారని, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ఆచార్య వై. వెంకయ్య తెలిపారు, ఇందులో సెలక్టైన క్రీడాకారులు చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో జరుగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని ఆచార్య వై. వెంకయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కుమార్, డాక్టర్ కే. సునీల్ రెడ్డి, డాక్టర్ కే. శ్రీనివాస్, సయ్యద్ హాసీన్, కే. రాకేశ్ సెలెక్టర్‌లుగా వ్యవహరించారు.

**- పురుషుల బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక..:**

ఈనెల 24 నుంచి 28 మధ్య, చెన్నై లోని, ఎస్.ఆర్.ఎం.



యూనివర్సిటీ లో జరుగు బాస్కెట్ బాల్ (పురుషుల) సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కు విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# అటహాసంగా నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారోత్సవం

*సంగెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లచే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గంలోని సంగెం మండల పరిధిలోని 33 గ్రామ పంచాయితీల్లో వంజరపల్లి మినహా ఈ గ్రామంలో ఉప సర్పంచ్ తో ప్రమాణ స్వీకారం చేయించగా సంగెం గ్రామపంచాయతీ తోపాటు తీగరాజుపల్లి, గవిచర్ల రామచంద్రాపురం, సోమ్లాతండా, మొండ్రయి, ఎలుగురురంగంపేట, చింతలపల్లి, తిమ్మాపూర్ తో సహా అన్ని గ్రామ పంచాయితీల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో అత్యంత అట్టహాసంగా అధికారులచే ప్రమాణ స్వీకారోత్సవం గావించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయా గ్రామాల మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో



సర్పంచ్, ఉప సర్పంచ్ల సుదూర ప్రాంతాల నుంచి వారి వారి బంధువులు ఈ యొక్క వేడుకల్లో పాల్గొనడం విశేషంగా మారింది. అనంతరం సర్పంచ్లను గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సర్పంచ్లు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సారథ్యంలో గ్రామాలను అభివృద్ధి పరచుకుంటూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని సర్పంచులు వారి వారి గ్రామ ప్రజలకు హామీలు ఇచ్చారు. ప్రమాణ స్వీకార బాధ్యతలు చేపట్టిన వారిలో ఆయా గ్రామాల సర్పంచ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తీగరాజుపల్లి గ్రామ సర్పంచ్ కరుజుగుత్త గోపాల్ ను పంచాయతీ కార్యదర్శి మమతచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గోపాల్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా సోమ్లానాయక్ తండా గ్రామ సర్పంచ్ బానోతు సంధ్య మోహన్లాల్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఉప సర్పంచ్లు సోలగుడి ప్రవీణ్, గుగులోతు సరిత ప్రమాణ స్వీకారం చేశారు. ఆశలపల్లి కొంగర మల్లమ్మ, బాలు నాయక్ తండా బాధావత్ నరసింహ నాయక్, బిక్కోజినాయక్ తండా గుగులోతు లక్ష్మణ్, చింతలపల్లి బొమ్మ పావని, ఎలుగూరు రంగంపేట బెజ్జంకి శేషాద్రి, ఎలుగురు స్టేషన్ జిజుల శ్రావణి, గవిచర్ల సదయ్య, గొల్లపల్లి కన్నబోయిన సంధ్య, గుంటూరు పల్లి కందిమల్ల శ్రీకాంత్, కాపుల కనపర్తి సదరం చంద్రమోళి, కాట్రపల్లి పరకాల శ్రావణ్, కొత్తగూడెం గాలి చేరాలు, కృష్ణానగర్ గోపతి రవళి, కొండపల్లి పెంతల సువర్ణ, లోహిత బొమ్మెర నగేష్,మొండ్రాయి గూడ స్వరూప, ముమ్మడివరం నాలం వీరస్వామి, నల్లబెల్లి మెరుగు హేమలత, నార్లవాయి సింగిరెడ్డి అనిల్, పర్లార్గూడ గుగులోతు సరోజన, పోచమ్మ తండా గుగులోతు నరసింహ, రామచంద్రాపురం పులి రమేష్, షాపురం తుత్తూరు రామ, తిమ్మాపురం వేల్పుల రాజు, వెంకటాపురం తాళ్లపల్లి శ్రీనివాస్, విఆర్ఎన్ తండా బానోతు వెన్నెల, గాంధీ నగర్ కోడూరి శ్రీనివాసరావు లు ప్రమాణ స్వీకారం చేసి సర్పంచ్లుగా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కొలువుదీరారు. అనంతరం సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి, మండల నాయకులు గుమ్మడి హరిబాబు, కందకట్ల నరహరి, సోమిరెడ్డి అంజన్ రావు, మునుకుంట్ల మోహన్, జగన్నాథ చారి, మునుకుంట్ల కోటేశ్వర్, ఈరియా నాయక్ బానోతు రమేష్ నాయక్ తదితర నాయకులు సర్పంచ్లను, ఉప సర్పంచ్ లను వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామపంచాయతీలో కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారం రోజే సీసీ రోడ్డు పనికి భూమి పూజ

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో గూడూరు నూతన సర్పంచ్ తన తొలి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒకవైపు



పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి వెళుతూనే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి సర్పంచ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. గూడూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన వాంకుడోత్ సునీతకొమ్మాలునాయక్ తన పాలకవర్గంతో పాటు ఈనెల 22న పదవీ స్వీకార ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున చేసిన ఏర్పాట్ల మధ్య ప్రమాణ స్వీకారం చేసేందుకు తరలి వెళ్లే క్రమంలో చంద్రుగూడెం లోని అంగడి సమీపంలో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను దశలవారీగా పూర్తి చేస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఉప సర్పంచ్ చంటి స్వామి, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలకు 'బ్రేక్'..

### ఊకల్‌బస్సు షెల్టర్‌లో బండ్ల హల్‌చల్

### నో పార్కింగ్ బోర్డు ఉన్నా బేఖాతరు -

### ప్రయాణికులకు తప్పని తిప్పలు:

*గీసుగొండ ప్రభాతవార్త.*

గీసుగొండ మండలం మరియాపురం మెయిన్ రోడ్డుపై ఉన్న బస్సు షెల్టర్ ప్రయాణికుల సౌకర్యం కోసం నిర్మించినప్పటికీ, ప్రస్తుతం తన అసలు ఉద్దేశాన్ని కోల్పోయింది. 'లయన్స్ క్లబ్ ఆఫ్ ఏకశిల' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ షెల్టర్ ద్విచక్ర వాహనాల పార్కింగ్ కేంద్రంగా మారింది. షెల్టర్ గోడపై స్పష్టంగా"నో పార్కింగ్" అని బోర్డు ఉన్నా వాహనదారులు పట్టించుకోవడం లేదు. ఒకరిని చూసి ఒకరు అన్నట్లుగా లోపలే బైకులను వరుసగా నిలిపేస్తుండటంతో, ప్రయాణికులు కూర్చోవడం గానీ, నిలబడటం గానీ సాధ్యంకాని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వృద్ధులు, మహిళలు, పాఠశాల విద్యార్థులు ఎండలో, వానలో రోడ్డు పక్కనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ షెల్టర్ అక్రమ పార్కింగ్, చెత్తాచెదారం, గోడలపై వాల్ పోస్టర్లతో నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు, ఆర్టీసీ యంత్రాంగం ఈ అంశంపై స్పందించకపోవడం గమనార్హం.ప్రయాణికుల డిమాండ్:బస్సు షెల్టర్‌లో అక్రమ పార్కింగ్‌ను వెంటనే అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు విధించాలని, ప్రయాణికులకు కేటాయించిన స్థలాన్ని వారికి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా! అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## మైసమ్మ ఆలయాన్ని కూల్చిన కార్పొరేషన్ సిబ్బంది

**ఆలయం కూల్చివేత పై మండిపడ్డ హిందూ దార్మిక సంఘాలు**

**నిరసన కారులకు మద్దతు తెలిపిన వరంగల్ జిల్లానేతలు**

**హిందుత్వ సంఘాల నాయకులపై చేయి చేసుకున్న పోలీసులు**

**పైడిపల్లి ప్రాంతంలో చోటు చేసుకున్న ఘర్షణ వాతావరణం**

*వరంగల్ క్రైమ్ డిసెంబర్ 23 ప్రభాతవా*

గ్రేటర్ వరంగల్ పైడిపల్లిలో మైసమ్మ ఆలయం కూల్చివేతపై హిందూ ధార్మిక సంఘాలు మండిపడ్డాయి. స్థానిక ప్రజలు హిందుత్వ సంఘాలు చేపట్టిన నిరసనకు వరంగల్ జిల్లా బిజెపి నేతలు మద్దతు పలకడంతో ఉద్రిక్త వాతావరణ చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని మహానగర పాలక సంస్థ సిబ్బంది కూల్చివేయడంతో స్థానిక ప్రజలు హిందూ సంఘాలు తిరగబడ్డాయి. ఆలయం కూల్చడంతో మనస్థాపానికి చెందిన



ఆలయ నిర్మాణ దాత రవి ఆత్మహత్య యత్నం చేయగా పరిస్థితి విషమించడంతో ఎంజిఎం కి తరలించారు. పోలీసులకు హిందు వాహిని, బిజెపి కార్యకర్తలు మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు చేయి చేసుకున్నారు. ఏనుమాముల



పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు మద్యం సేవించి హిందూ భక్తులపై బీజేపీ నేతలపై దాడి చేయడంతో బిజెపి కార్యకర్త తిరుపతి అశ్వస్తకు గురి కావడంతో ఎంజీఎం హాస్పత్రికి తరలించారు. తక్షణమే మైసమ్మ ఆలయాన్ని కార్పొరేషన్ సిబ్బంది కుల నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు హిందూ సంఘాలు ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని వరంగల్ బిజెపి నేతలు హెచ్చరించారు.

## ఆర్ట్స్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే సదస్సు నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు. టెక్నాలజీని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులను అక్రమంగా కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్న వారు చదువురాని వారు అనే తేడా లేకుండా ఉన్నత హోదాల్లో ఉన్న ఐఎఎస్ క్యాడర్ అధికారులు కూడా సైబర్ మోసాలకు బలవుతున్నారని పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుబేదారి శాఖ మేనేజర్ మోనిక మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్లైన్ లావాదేవీల ద్వారానే ఎక్కువగా మోసాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, డాక్టర్ చందర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## సి హెచ్ సి కి ఆక్సిజన్ పనిముట్ల పంపిణీ

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవా*

త్రీగలవేణి మిడ్వెస్ట్ గ్రానైట్ కంపెనీ ఆధ్వర్యంలో గూడూరు సి హెచ్ సి కి ఆక్సిజన్ పనిముట్లను ఉచితంగా అందజేశారు. ఈ మేరకు మంగళవారం సి హెచ్ సిని సందర్శించిన మిడ్వెస్ట్ గ్రానైట్ కంపెనీ ప్రతినిధులు రూ.1.60 లక్షల విలువైన ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్స్ ను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి



సూపరిండెంట్ కు అందజేశారు. కార్యక్రమంలో తీగలవేణి మిడ్ వేస్ట్ గ్రానైట్ కంపెనీ జీఎం మూల వినయంధర్ రెడ్డి ,హెచ్ఆర్ రామకృష్ణ, అకౌంట్స్ మేనేజర్ మల్లయ్య , డి సి హెచ్ ఎస్ చింత రమేష్ ,సూపరిండెంట్ వీరన్న, డాక్టర్ నవత, పాల్గొన్నారు. అనంతరం మిడ్ వెస్ట్ ప్రతినిధులను ఆసుపత్రి సిబ్బంది సన్మానించారు.

## అభివృద్ధి పనుల వైపు సర్పంచ్ చూపు

*కొత్తగూడ, డిసెంబర్ 23, ప్రభాత వార్త*

సర్పంచిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన 24 గంటల్లోనే అభివృద్ధి పనుల వైపు దృష్టి సారించారు కొత్తగూడ నూతన సర్పంచ్ సిద్ధ బోయిన భాగ్యమ్మ. ఈ మేరకు మంగళవారం వార్డుల వారీగా



అభివృద్ధి పనుల గురించి సర్పంచ్ వార్డు సభ్యులతో సమీక్ష నిర్వహించారు. తమ తమ వార్డులలో ఉన్న సమస్యలపై వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ఆయా వార్డు సభ్యులదేనన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే భాగ్యమ్మ నేరుగా వార్డు సభ్యులతో గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలపై ఆరా తీయడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆమె వెంట ఉపసర్పంచ్ కంగల శేఖర్, వార్డు సభ్యులు వాసం సాయిప్రియ, దేవులపల్లి రాజు, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, ఆర్ ఐ పరమేష్, యాదగిరి కిరణ్ ఉన్నారు.

## వట్టం ఉపేందర్ కు ఆదివాసీ నాయకుల పరామర్శ

*గంగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి వరంగల్ గార్డియన్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు స్వర్ణపాక వెంకటరత్నం మంగళవారం పరామర్శించారు. ప్రమాదనికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీ నాయకులలో ఒకడిగా ఆదివాసీ ప్రజా సమస్యలపై పోరాడుతున్నా వట్టం ఉపేందరకు బైక్ ప్రమాదం జరగడం చాలా బాధకరమని, త్వరగా కోలుకొని ఆదివాసీ ప్రజల సమస్యలపై గళం విప్పాలని ఆదివాసీ ఇలవేల్పుల దీవెనలు ఎల్లప్పుడు ఉండాలని అన్నారు. పరామర్శించిన వారిలో తుడుం దెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు పోడెం క్రిష్ణ ప్రసాద్, పూనేం బాలక్రిష్ణ, మల్లెల రాము, దుర్గారావు వీర భద్రం, పూనేం సందీప్, మల్లెల సారయ్య, ఈసం వెంకన్న ఉన్నారు.



## రైతులను సన్మానించిన బ్యాంక్ అధికారులు

**హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**




.రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని రైతులను బ్యాంక్ మేనేజర్ సకులాల్ లకావత్ కార్తీక్ మంగళవారం బ్యాంక్ ఆవరణలో సన్మానించారు .ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతులకు అభివందనమని పేర్కొన్నారు. ప్రతి రైతు దేశానికి గర్వకారణమని, రైతులు ఉత్పత్తి దారులనుండి నుండి వ్యవస్థాపకులుగా మారాలని కోరారు.బ్యాంక్ అందిస్తున్న కిసాన్ సమృద్ధి పథకం,దీర్ఘ,స్వల్పకాలిక పంట రుణాలు గురించి వివరించారు సకాలంలో రుణాలను చెల్లించినట్లయితే కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు.రుణం తీసుకొని మరణించిన రైతుల రుణ విముక్తి విదానాలను వివరించారు.బ్యాంకుల అందిస్తున్న వివిధ రుణ సదుపాయాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు పరిధిలోని ఎనిమిది గ్రామాల నుండి 50 మంది రైతులు పాల్గొన్నారు

## ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులుగా వరంగల్ న్యాయవాదులు

**డిసెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:ఇటీవల (ఈ నెల 20, 21) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదులకు చోటు దక్కింది. హనుమకొండ బార్ కు చెందిన సాయిని నరేందర్ ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, సీనియర్ న్యాయవాది చిల్లా రాజేంద్రప్రసాద్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వరంగల్ బార్ కు చెందిన సీనియర్ న్యాయవాది తీగల జీవన్ గౌడ్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక సభ్యులుగా వరంగల్ బార్ జన్ను పద్మ, హనుమకొండ బార్ ఎగ్గడి సుందర్ రామ్, పల్లె ప్రశాంత్, నర్సంపేట బార్ పండగ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పట్ల మేము చేస్తున్న ఉద్యమాలను గమనించి మాకు రాష్ట్ర కమిటీలో బాధ్యతలు ఇచ్చిన ఐ ఎల్ పి ఎ జాతీయ కమిటీ నాయకురాలు సుజాత , కె. చౌదంటే, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె. శాంనన్,





నియామక కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎల్ పి ఎ నిర్మాణం, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐ ఎల్ పి ఎ ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన నాయకులకు హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు పులి సత్యనారాయణ, వలస సుధీర్, ఐ ఎల్ పి ఎ వరంగల్, హనుమకొండ జిల్లాల కన్వీనర్లు విలాసాగరం సురేందర్ గౌడ్, ముచ్చు రాజేందర్, బార్ కన్వీనర్లు పెండ్యాల అనిల్ కుమార్, పూసపెల్లి శ్రీనివాస్, న్యాయవాదులు అంబరీషరావు, కె. నిర్మలా జ్యోతి, లడే రమేష్, సిరిమల్ల అరుణ, శశిరేఖ తదితరులు అభినందనలు తెలిపారు.

## కనకదుర్గ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త సుభేదారి:**




వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టి, శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మంగళవారం రోజున 59వ డివిజన్ పరిధిలోని కనకదుర్గ కాలనీలో రూ.74.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే న రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడేలా ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు అమలు చేస్తున్నామని, ప్రతి డివిజన్‌లో అవసరమైన పనులను గుర్తించి వేగంగా పూర్తిచేస్తున్నామని చెప్పారు. నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నిజు శ్రీనివాస్ రావు,డివిజన్ కార్పొరేటర్ వసంత,డివిజన్ ఇంచార్జ్ కేతిడి దీపక్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు కిరణ్,నాయకులునాగరాజు, సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి,సుగుణ పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు. .

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**ప్రభాతవార్త సుబేదారి:**



క్రిస్మస్ పండగను పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను,డిటిఓ శ్రీనివాస్ కుమార్ పాల్గొని సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, మానవత్వం, ప్రేమ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ఈ పండుగ గుర్తుచేస్తుందని వారు పేర్కొన్నారు. క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ ఈజీఎస్ సెర్ప్, సూపరిండెంట్లు, డీపీఎంలు, ఏపీఎంలు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**భీమదేవరపల్లి: డిసెంబర్ 23 (ప్రభాతవార్త)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్రస్వామి జాతర 2026 బ్రహ్మోత్సవాల గోడపత్రికను మంత్రి పొన్నం ఆవిష్కరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గుడి కాకుండా వసతులు కల్పిస్తామని తెలిపారు. జనవరి 10వ తేదీన అంకురార్పణ తో మొదలై 14 వ తేదీ భోగి పండుగ, 15వ తేదీ మకర సంక్రాంతి, 18వ తేదీ అగ్నిగుండాలు అనంతరం స్వామివారి గ్రామ పర్యటన అనంతరం తొమ్మిది రోజులతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి కిషన్ రావు, అర్చకులు శ్రీకాంత్ శర్మ , వినయ్ శర్మ ,శరత్ చంద్ర, శివకుమార్ శర్మ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీఘన నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు

**డిసెంబర్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహా రావు అందించిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, టీపీసీసీ మాజీ కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అంకుస్, టి. సుమన్, సుగుణాకర్ రెడ్డి, బంక సంపత్, రహమతుల్లా, మానుపాటి శ్రీను, పి. రమేష్, కొండ నాగరాజు, మండల సమ్మయ్య, సరయ్య, రహీమున్నిసా తదితరులు పాల్గొని పీవీ నరసింహా రావు కి ఘన నివాళులు అర్పించారు.

## జడ్పీహెచ్ఎస్ బాలురలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

**ధర్మసాగర్ డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**



మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ధర్మసాగర్ మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి డాక్టర్ బి రామ్ ధన్ మ్యాథమెటిక్స్ ఫోరం మండల అధ్యక్షులు బండ రమేష్ జిల్లా కమిటీ సభ్యులు పింగిలి సత్యనారాయణ రెడ్డి ఇతర పాఠశాలల గణిత ఉపాధ్యాయులు బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కవిత పాల్గొన్నారు. ఈ పోటీలో తాటికాయల ఉన్నత పాఠశాలకు చెందిన జాహ్నవి ప్రథమ స్థానం ధర్మసాగర్ గర్ల్స్ హై స్కూల్ నుండి అక్షి త ద్వితీయ స్థానాన్ని పెద్ద పెండ్యాల పాఠశాల నుండి అర్బన్ కుమార్ తృతీయ స్థానాన్ని పొందారు.రెసిడెన్షియల్ విభాగంలో కస్తూర్బా పాఠశాల నుండి కృష్ణవేణి ప్రథమ స్థానాన్ని టీవీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ విభాగంలో లక్షీ ్మ ప్రసన్న వర్షిని జెస్సి లు విన్నర్స్ గా నిలిచారు.

## మల్లక్ పల్లి నూతన సర్పంచిని సన్మానించిన నాయకులు

**ధర్మసాగర్ డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంమల్లక్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు లత రామస్వామి అత్యధిక మెజార్టీ తో గెలుపొంది సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగేలా అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు బైరపాక ఏలీయా డి ఆర్ భీమ్ రెడ్డి రాజు కలిసి గిన్నారపు లత రామస్వామి లను శాలువాతో సన్మానం చేసి పూల బోకేతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లక్ పల్లి సర్పంచ్ గిన్నారపు లత మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కారం చేస్తాననీ సీసీరోడ్లు సైడ్ మోరీలు విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేస్తానని మల్లక్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి గిన్నరపు రవి సమ్మయ్య ఎల్లస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**కాజీపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**



ముఖ్య అతిధిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్నారాయణ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వి. అలేఖ్య మార్గదర్శకత్వంలో అన్ని విభాగాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పూర్తి మద్దతు ఇచ్చారు. ముఖ్య అతిథిగా డీజీఎం రిజ్వానా ఇమ్రాన్ హాజరై, గణితం విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషించే అంశమని, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో గణితాన్ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన గణిత రంగోళీలు, విభిన్న గణిత కార్యకలాపాలు, ఆలోచనాత్మక పజిల్స్ ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. వీటి ద్వారా విద్యార్థులు గణితాన్ని భయపడాల్సిన అంశంగా కాకుండా, ఆనందంగా నేర్చుకునే అంశంగా పరిచయం చేసుకున్నారు. విద్యార్థులు ప్రాజెక్ట్లను, మోడల్స్ ను, చార్ట్స్ ను ఉపయోగించి గణితాన్ని వివరిస్తూ తన ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం ముగింపులో గణిత విభాగానికి చెందిన అన్ని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని ముఖ్య అతిథి ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్లు సాయి కృష్ణ, శ్యామల , అకాడెమిక్ డీన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ అనుష, పాల్గొన్నారు. అన్ని ఉపాధ్యాయుల సమన్వయంతో, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ వేడుక విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించడంలో, సృజనాత్మకతను, ఆలోచనాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలకంగా నిలిచింది.

## పివి నరసింహారావు కి ఘన నివాళులు

**భీమదేవరపల్లి: డిసెంబర్ 23 (ప్రభాతవార్త**

)ఆర్థిక విప్లవం తీసుకువచ్చి ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని పివి నరసింహారావు అని మాజీ ఎంపీ వి. హెచ్ హనుమంతరావు కొనియాడారు. మాజీ ప్రధాని పివి 21 వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పివి స్వగ్రామం వంగరలో వర్ధంతి కార్యక్రమంలో వి. హెచ్ హనుమంతరావు పాల్గొన్నారు. పివి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. గ్రామంలో జరుగుతున్న పివి స్మృతి వనం నిర్మాణ పనులను పరిశీలించి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పివి స్వగ్రామం వంగరలో నిర్మిస్తున్న పివి స్మృతి వనం నిర్మాణ పనులను 2026 లో నైనా పూర్తిచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి పివి చేసిన సేవలకు గాను పార్టీ అగ్రనాయకత్వం ఆయనకు సరైన గౌరవం ఇచ్చిందన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి పివి స్మృతి వనం విషయంలో కూడా న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ సృజన రమేష్, భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, పీవీ అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లక్ పల్లి నూతన సర్పంచిని సన్మానించిన నాయకులు

**ధర్మసాగర్ డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంమల్లక్ పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గిన్నారపు లత రామస్వామి అత్యధిక మెజార్టీ తో గెలుపొంది సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగేలా అశోక్ గ్రామ పార్టీ అధ్యక్షులు బైరపాక ఏలీయా డి ఆర్ భీమ్ రెడ్డి రాజు కలిసి గిన్నారపు లత రామస్వామి లను శాలువాతో సన్మానం చేసి పూల బోకేతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లక్ పల్లి సర్పంచ్ గిన్నారపు లత మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కారం చేస్తాననీ సీసీరోడ్లు సైడ్ మోరీలు విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేస్తానని మల్లక్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి గిన్నరపు రవి సమ్మయ్య ఎల్లస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ స్కూల్ లో ట్రెడిషనల్ ఎపిక్ డే సంబరాలు

**హసన్ పర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

నేటితరం విద్యార్థులకు మన సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను, పురాణ కథల సారాంశాలను, రామాయణం, మహాభారతం వంటి గాదలను తెలియచేయాలని ఉద్దేశంతో 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ఉన్న సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లోని కిండర్ గార్డెన్ విద్యార్థినీ విద్యార్థులు సోమవారం ట్రెడిషనల్ అపిక్202526 పేరుతో కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో చేపట్టారు. పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు విజయ రాణి పిల్లలు ప్రదర్శించిన పాత్రను వివరిస్తూ ఆ పాత్ర యొక్క గొప్పతనాన్ని మిగతా విద్యార్థులకు వివరించారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర లతోపాటు రామలక్ష్మణుల సీతా సమేత వేషాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నపిల్లలు కృష్ణుడి పాత్రలో గోపికల సమూహంతో ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. చదువుల తల్లి సరస్వతి, లవకుశలుగా చిన్నారులు చూపరులను ఎంతో ఆనందపరిచారు. రాముడి ద్వారా సమాజం నేర్చుకోవలసిన విషయాన్ని, మహాభారతంలో కృష్ణుడి



ఉపోద్ఘాతంలో ఉన్న అంతర్మాదనాన్ని, లవకుశల పోరాటపటమను ఆయా పాత్రల ద్వారా ప్రదర్శించి వాటి గొప్పతనాన్ని కాటారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి చక్కగా పాత్రలకు అనుగుణంగా తయారు చేయడం జరిగింది. కిండర్ గార్డెన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైతం మూడు రోజులుగా పిల్లలకు ఎంతో ఓపికతో వారి పాత్రలను తీర్చిదిద్ది ప్రదర్శనలు ఇవ్వడంలో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వెలిగేటి కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, ఎలుక రాజు సదానందం లతోపాటు రవి నాయర్, లలిత, విజిత, సునీత, రాధిక, కళ్యాణి, అనురాధ, ప్రత్యూష, లతా రెడ్డి, మమత, రజని, సంధ్య, కీర్తన, ప్రశాంతి, అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పీ.వీ నరసింహారావు 21వ వర్ధంతి

**కాజీపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**

భారత మాజీ ప్రధానమంత్రి తెలంగాణ తెలుగు ముద్దుబిడ్డ బహుభాషా కోవిదుడు, అపరచానిక్యుడు, ఆర్థిక సంస్కరణల కర్త స్వర్గీయ పీ.వీ నరసింహారావు 21వ వర్ధంతిని పురస్కరించుకొని కాజీపేట రైల్వే స్టేషన్ ముందు తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి కాజీపేట రైల్వే స్టేషన్ మేనేజర్ అగ్గి. రవీందర్ ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించగా వారు విచ్చేసి పీ.వీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది, స్వర్గీయ పీ.వీ నరసింహారావు భారతదేశ ప్రధానిమంత్రిగా ప్రధాని పదవి చేపట్టినప్పుడు భారతదేశ ఆర్థిక విధానాలు కుంటుపడిపోయి ఉన్నయని అలాంటి క్రమంలో. భారతదేశ ఆర్థిక విధానాన్ని చక్కబెట్టి మన దేశ జిడిపి 3.2!! శాతానికి పడిపోయిన దాన్ని ఆరు నెలల్లోనే 6.5!! శాతానికి తీసుకురావడం గొప్ప విషయమని అగ్గి రవీందర్ అన్నారు! ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ నాయకులు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ నాయకులు గుర్రపు సుధాకర్ రావు, కందుల ొంగమయ్య, డి. రవీందర్, పి. రమేష్, జి. భాస్కర్, యాదగిరి, జాఫర్, శిరుమల్ల. రమేష్, కుమార్, ఎం. మహేష్, ఎస్. లక్షీ ్మనారాయణ, జె. రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొని పీవీ నరసింహారావుకి రెండు నిమిషాలు మోనం పాటించి ఘన నివాళులు అర్పించారు.

## సర్వ మానవాళికి యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయం.

**ి ప్రభాతవార్త సుబేదారి: ..హనుమకొండ**



కలెక్టరేట్ లో క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న మేయర్ సుధారాణి, అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్,సర్వ మానవాళికి యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చర్చిల సుందరీకరణ పనులపై సంబంధిత అధికారులు, క్రైస్తవ సంఘాల పెద్దలు, పాస్టర్లతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పేద క్రైస్తవులకు క్రిస్మస్ వేడుకలను ఏర్పాటు చేసేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో రెండు నియోజకవర్గాలకు గాను వేడుకల కోసం ఒక్కో నియోజకవర్తానికి రెండు లక్షల చొప్పున 4 లక్షల రూపాయలను, ఒక్కో నియోజకవర్గ పరిధిలోని 50 చర్చిల అలంకరణకు 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిచడం జరుగుతుందని ఆమె తెలిపారు. నియోజకవర్గ శాసనసభ్యుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రెండు అనువైన ప్రాంతంలో విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తొట్ల.రాజు యాదవ్

**కాజీపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**

కాజీపేట మండల్ 64 డివిజన్లోని టేకులగూడెంకి చెందిన తౌట్ రెడ్డి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుంచు. చంద్రయ్య, దువ్వ. శ్రీకాంత్, గుర్రపు. కోటేశ్వరరావు, బోయిని. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పీపుల్స్ వార్ నేత లక్ష్మన్నా మృతి

**కాజీపేట్ డిసెంబర్23(ప్రభాతవార్త)**



టేకులగూడెం, కాజీపేట మండలం ఉమ్మడి వరంగల్ జిల్లా, అప్పటి "పీపుల్స్ వార్ "అన్నసాగరం ఏరియా"దళ నిర్మాణంలో లక్ష ్మన్న కీలక వ్యూహకర్త, పీపుల్స్ వార్ అగ్రనేతలు, కడారి. రాములు, మాచర్ల. ఏసోబు, సారధ్యంలో అనేక ప్రజా పోరాటాలు, నడిపించిన పార్టీ లీగల్ ఆర్గనైజర్. అప్పట్లో అన్నాసాగరం దళ నిర్మాణానికి, ప్రజా సంఘాలకి లక్ష ్మణ్ నే కీలక వారధి. అనేక భూ పోరాటాలు, కరడు కట్టిన భూస్వాముల మీద దాడి చేసి వాళ్ళ భూముల్లో ఎర్రజెండాలు నాటి వాటిని పేదలకు పంచడంలో లక్ష ్మణ కీలనాయకత్వం, అనేకమార్లు పోలీస్ చిత్రహింసలు, జైలు జీవితం గడిపిన కూడా శత్రువుకు ఏమాత్రం లొంగకుండా చివరి దాకా నిక్కారుసుగా నమ్మిన రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడి బ్రతికినటువంటి బుద్ధిజీవిలక్ష ్మన్నకి ఇద్దరుకుమార్తెలు. పెద్దకుతురు సునీత భర్త అప్పటి ఉత్తర తెలంగాణ లోనే అతిపెద్ద ఎన్కౌంటర్ గుండ్ల సింగారం నెరెల్లా వాగు లో పోలీసు ఎన్కౌంటర్లో మృతిచెందాడు. సోమవారం రాత్రి టేకులగూడెం, గ్రామనికి చెందితౌటిరెడ్డి. లక్ష ్మరెడ్డి, అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున అతని అంతక్రియలకు పెద్ద సంఖ్యలో పలువురు రాజకీయ నేతలు, మాజీ మావోయిస్టు సభ్యులు, సానుభూతిపరులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ సంఘాలు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**మొగుల్లపల్లి, డిసెంబర్ 23, ప్రభాత వార్త,**

సమస్యలు పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాణికి స్థానిక పీహెచ్సీలో వినతి పత్రం అందించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న లెప్రసీ సర్వేకు డబ్బులు చెల్లించాలని, గతంలో పెండింగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని, ఆశాలకు గౌరవవేతనం రూ.18వేలు చెల్లించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆశవర్కర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశాలు విజయ, మమత, మాధవి, భారతమ్మ, తిరుమల, సరిత, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ దృష్టి భారత్ వైపు..

## -ఏబీవీపీ జాతీయ సహ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :**

దేశ పునర్నిర్మాణంలో యువతను బాగా స్వామ్యం చేస్తూ ఈ దేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ఎబివిపి నిమగ్నమైంది. ఆ క్రమంలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తందని ఎబివిపి జాతీయ సంఘటన కార్యదర్శి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క లెగస్సీ చాలా గొప్పదని ఆ లెగస్సి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా యువత యొక్క నాలెడ్జ్ని దేశాభివృద్ధిలో బాగాస్వామ్యం చేస్తుందని తెలిపారు. ఈ దేశానికి వ్యతిరేకంగా విదేశీ భావజాలంతో పురుడు పోసుకున్న కొన్ని విద్యార్థి సంఘాలు ఈ దేశంలోని లక్షలమంది విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేస్తుంటే ఈ దేశంకోసం, మట్టికోసం చివరి శ్వాసవరకు ఎబివిపి కార్యకర్తలు పోరాడుతున్నారని అన్నారు. దేశానికి మొదటి ప్రాదాన్యత ఇచ్చి సమాజంలో అందరినీ కలుపుకుంటూ దేశంకోసం పనిచేసే వారు కేవలం ఎబివిపి కార్యకర్తలేనని తెల్చి చెప్పారు. ఈ దేశంలో లడక్ నుండి కడక్ వరకు కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు విభిన్న మతాలు, విభిన్న జాతులు, విభిన్న కులాలు, విభిన్న ప్రాంతాలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమనే ఒక అంత సూత్రం పైనే మన జీవన విధానం కొనసాగుతుందని తెలిపారు. ఈ దేశం యొక్క సంస్కృతి, సంప్రదాయాలు ఇప్పటవి కావాని వేల లక్షల సంవత్సరాల క్రితం నాటివని వాటిని నాశనం చేయాలని చూసిన వారందరూ కాలగర్భంలో కలిసిపోయారన్నారు. 3లక్షలమంది ప్రాణత్యాగం చేస్తే వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ఎంతో మంది మహనీయులు భారత్ మాతా కోసం, జాతీయ జెండాకోసం నవ్వుతూ ప్రాణాలను అర్పించిన చరిత్ర ఈ దేశానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాసాడి బాబురావు, డాక్టర్ జానారెడ్డి, మాచర్ల రాంబాబు, జీవన్, డాక్టర్ నిమ్మల రాజేష్, ఉబ్బటి హరికృష్ణ,జ్ఞానేశ్వర్ లతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల నుండి దాదాపు వేయి మంది విద్యార్థులు, ఎబివిపి కార్యకర్తలు, ప్రతినిధులు,



ప్రముఖులు పాల్గొన్నారు.

– బంగ్లాదేశ్లో హిందూవులపై దమనకాండపట్ల ఖండన..: ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు

బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న మారణకాండకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో కేయూ క్రాస్ వద్ద మానవహారం నిర్వహించిన అనంతరం బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ"బంగ్లాదేశ్ లో మైనారిటీలు ముఖ్యంగా హిందువులకు రక్షణ లేదని,ఆ దేశంలో హిందువులపై జరుగుతున్న మారణకాండను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రావణ్, రాజు, ఏబీవీపీ అఖిల భారత సహ సంఘటన మంత్రి బాలకృష్ణ, శివకుమార్, విష్ణు వర్ధన్ డాక్టర్ జానారెడ్డి, సందీప్ కుమార్, నీతూ సింగ్, జీవన్, ఆకాష్ బాటి, హరిక్రిష్ణ, జ్ఞానేశ్వర్ తో పాటు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో దేశానికి సారథ్యం వహించిన మహానేత పివి నరసింహారావు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :**

"అపత్కాలంలో దేశానికి సారథ్యం వహించిన మహానేత భారతరత్న పి.వి. నరసింహ రావు" అని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి కొనియాడారు. భారతరత్న పి.వి. నరసింహ రావు 23వ వర్ధంతి సందర్భంగా విశ్వవిద్యాలయ హ్యూమానిటీస్ భవనంలోని పొలిటికల్ సైన్స్ విభాగ సెమినార్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ జి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు పి.వి. నరసింహారావు దిశానిర్దేశం చేశారని, అపర చాణక్యుడిగా ఎన్నో దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేసి నేటి దేశ ఆర్థికవ్యవస్థకు మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. అంతకుముందు పి.వి. నరసింహ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంకేనేని వెంకట్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ..:

కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ సంవత్సరంలో భాగంగా సోషల్ సైన్సెస్ ఆర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ఇంటిగ్రేటింగ్ ఎస్డీజీఎస్ ఫర్ వికాసిత్ భారత్ –2047, అచీవ్మెంట్స్ అండ్ పాత్వేస్ అనే అంశం పై నిర్వహించనున్నట్లు సోషల్ సైన్సెస్, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారని ఆయన తెలిపారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ఫిబ్రవరి 26 మరియు 27 తేదీల్లో యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. సదస్సుకు సంబంధించిన మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, విభాగాధిపతులు డాక్టర్ ఎం. స్వర్ణలత, డాక్టర్ బి. రాధికా రాణి, డాక్టర్ ఆర్. మేఘనారావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ సంకేనేని వెంకట్, డాక్టర్ ఞ. రాజ్ కుమార్, డాక్టర్ ఎం. లింగయ్య మరియు పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రారాజు పాల్గొన్నారు.






# నాలుగు చెరువుల్లో 36వేల చేప పిల్లల విడుదల

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీ పరిధిలో దిబ్బగూడెం, పండువారిగూడెం, కుండతోగు, మల్లాయిగూడెం గ్రామాలకు చెందిన చెరువులలో 36వేల చేపపిల్లలను చెరువుల్లో విడుదల చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బొచ్చ, శిలావతి రకాల చేప పిల్లలను సర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉపసర్పంచ్ తుర్సం జ్యోతి హాజరై చేపపిల్లలను చెరువుల్లో వదిలడం జరిగింది. గ్రామంలోని చెరువులు దశాబ్దాలుగా గ్రామస్తులకు జీవనాధారంగా నిలుస్తున్నాయని, వాటిని సమర్థంగా వినియోగిస్తే ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. గ్రామ పంచాయతీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చెరువుల అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కోలా లక్ష్మి మినారాయణ, రాంబాబు, మోడియం రవి, దుర్గారావు, తుర్సం శ్రీను, మంగరాజు, మల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

## చర్చ్ ల లైటింగ్, పెయింటింగ్ లకురూ.45 లక్షలు కేటాయింపు

## ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రికొండా సురేఖ

**వరంగల్ సిటి డిసెంబర్23 ప్రభాతవార్త**

ఏసుక్రీస్తు బోధనలు,ప్రేమ, శాంతి,త్యాగాలు ప్రపంచ మానవాళికి ఆచరణీయమని రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రికొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ ఓ సిటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో మంత్రి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,నగర మేయర్ గుండు సుధారాణి లుపాస్టర్ లతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.అనంతరం తూర్పు నియోజకవర్గంలోనిపాస్టర్ లందరికీ మంత్రి




తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రేమ,దయ,కరుణలకు చిహ్నంగా నిలుస్తాయన్నారు.క్రిస్మస్ వేడుకలు మత సామరస్యాన్ని చాటుతా యన్నారు.పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని క్రీస్తు



బోధించారన్నారు. ప్రేమ,సహనం,శాంతి,యావత్ మానవాళిని పాపాల నుంచి విముక్తి చేస్తాయని అన్నారు.క్రిస్టియన్ ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని చర్చ్ ల పెయింటింగ్స్,లైటింగ్ కొరకు ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున మొత్తం రూ. 45 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండా సురేఖ తో పాటు మేయర్ జిల్లా కలెక్టర్,మాజీ శాసన మండలి సభ్యులు పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని 250 మంది చర్చ్ ఫాదర్ లకు సూట్ లను అందిస్తామని అన్నారు.పాస్టర్ ల కోరిక మేరకు స్మశాన వాటిక కు రెండు వాహనాలు,ఫ్రీజర్, మైక్ ను అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోజీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో సుమ,కార్పొరేటర్లు భోగి, సువర్ణ,కావటి కవిత, చింతాకుల అనిల్ కుమార్,మరుపల్లి రవి,పోశాల పద్మ,సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్,పుర్టాన్,ఫాస్టర్లు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు పెండిరగ్ బిల్లులు చెల్లించాలి

**దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

ఆశా కార్యకర్తలకు పెండిరగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డబ్బులు వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పిహెచ్సి సెంటర్ల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. దమ్మపేటతో పాటు మండలంలోని పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రాలల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ మండల నాయకురాలు శారద మాట్లాడుతూ ఆరోగ్యశాఖ అధికారులు లెప్రసీ సర్వే చేయమని ఆదేశిస్తున్నారు కానీ అదనపు పనికి అదనపు వేతనం అడిగితే మాత్రం డబ్బులు లేవని అంటున్నారని అదనపు డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశాలను మోసం చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఆశ వర్కర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం నిర్ణయం చేయలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శ్రీలత, పద్మ, రజిని, కుమారి, నారాయణమ్మ పాల్గొన్నారు.